www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
మంగళవారం 29, ఏప్రిల్ 2025
సంపుటి : 15
సంచిక : 184
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews
akshithatelugudaily



BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

## నేను సిఎం అయిన రెండో రోజే

# గుండె పగిలిన కేసీఆర్



- అక్కసు వెళ్లగక్కేలా కేసీఆర్ ఎల్కతుర్తి ప్రసంగం
- బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- ఎమ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత
- నమ్ముకున్న వారికే పదవులు వస్తాయి
- జానారెడ్డి నివాసంలో సిఎం రేవంత్ చర్చలు

2లో

తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కోలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు.



## సిఎస్‌గా రామకృష్ణారావు

# నియామకం

- సిఎం రేవంత్‌ను కలిసిన కొత్త సిఎస్
- హెచ్ఆర్డి వైస్ ఛైర్‌పర్సన్‌గా శాంతికుమారి

తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం

### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో లోకాయుక్త , ఉపలోకాయుక్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి , ఉపలోకాయుక్తగా బి.ఎస్.జగ్జీవన్ కుమార్ సోమవారం నాడు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , పలువురు ప్రముఖులు హాజర య్యారు.జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి ,బి.ఎస్.జగ్జీవన్ కుమార్లు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలో అవినీతిని నిరోధిం చడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా హాజరైన వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి నియామకం రాష్ట్ర పాలనలో మరింత పారదర్శకత , జవాబుదారీతనాన్ని పెంచుతుందని భావిస్తున్నారు.


# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

- నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు
- దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు
- ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్

3వ పేజీ



ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి.



# డాన్, జియో న్యూస్ వంటి యూట్యూబ్ చానెళ్లపై నిషేధం

2వ పేజీ

# తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా

- తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని ఎలా అంటారు
- అక్రమంగా పదిలక్షల కోట్లు సంపాదించిన కేసీఆర్
- కేసీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

2వ పేజీ



# రేవంత్‌కు కేసీఆర్ అండదండలు

- ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం
- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు

2లో



# బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

- ఎక్కడా కానరాని మహిళలు
- కేసీఆర్ వ్యాఖ్యలపై చర్చకు సిద్ధం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

2వ పేజీ



# సిఎస్‌గా రామకృష్ణారావు నియామకం

### సిఎం రేవంత్‌ను కలిసిన కొత్త సిఎస్

### హెచ్ఆర్‌డి వైస్ ఛైర్‌పర్సన్‌గా శాంతికుమారి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంత కాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది. సీనియారిటీ- జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు- ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ క్రమంలో రామకృష్ణారావు సోమవారం సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం ఆయనను అభినందించారు. ఇదిలావుంటే పదవీవిరమణ చేస్తున్న సీఎస్ శాంతి కుమారికి కీలక బాధ్యత అప్పగించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సం(ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీ) వైస్ ఛైర్‌పర్సన్ గా శాంతి కుమారి పేరును ప్రభుత్వం ప్రకటించింది. సీఎస్ పదవి విరమణ తర్వాత.. ఆమె ఈ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.

# తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా

### తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని ఎలా అంటారు

### అక్రమంగా పదిలక్షల కోట్లు సంపాదించిన కేసీఆర్

### కేసీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

**నల్గొండ,**

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నే విమర్శిస్తావా అని కేసీఆర్ తీరును మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కమార్ రెడ్డిలు ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో 10 వేల అబద్దాలు ఆడారని వారు విర్శించారు. ఏ మోహం పెట్టుకుని కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ దేవత అని కేసీఆర్ గతంలో అనలేదా అని ప్రశ్నించారు. సోనియా కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని కోమటిరెడ్డి అన్నారు. పదేండ్లలో కేసీఆర్ అక్రమంగా 10 లక్షల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడిన అధికారులు కొందరు జైల్లో ఉంటే మరి కొందరు అమెరికాలో ఉన్నారని విమర్శించారు. తాము అబద్దాలు చెప్పి ఉంటే ఎప్పుడో అధికారం లోకి వచ్చే వాళ్లమన్నారు. మేం తల్చుకుంటే బీఆర్ఎస్ కంటే తలదన్నే మీటింగ్ పెట్టగలమన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రూ.10వేల కోట్లు- దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా



ఇవ్వలేదని విమర్శించారు. మరో దశాబ్దం నల్గొండ కాంగ్రెస్ దేనన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అభివృద్ధి విషయంలో తాము ఎక్కడా రాజీపడబోమన్నారు. నల్గొండకు రూ. 700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామనిచెప్పారు ఉత్తమ్. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు- కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటు-ప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు- ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోందని ఉత్తమ్ అన్నారు.



# నేను సిఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కేసీఆర్

### అక్కసు వెళ్లగక్కేలా కేసీఆర్ ఎల్కతుర్తి ప్రసంగం

### బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

### ఎమ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత

### నమ్ముకున్న వారికే పదవులు వస్తాయి

### జానారెడ్డి నివాసంలో సిఎం రేవంత్ చర్చలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంచింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు.'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.

# డాన్, జియో న్యూస్ వంటి యూట్యూబ్ చానెళ్లపై నిషేధం

### భారత్‌పై విషం కక్కుతున్న పాక్ యూట్యూబ్ చానెళ్లు

### పహల్గామ్ దాడిపై బిబిసి వార్తకు కూడా ఖండన

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారత్ గురించి 'తప్పుడు, రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన అంశాలను' ప్రసారం చేస్తున్నాయనే ఆరోపణపై 16 పాకిస్తానీ యూట్యూబ్ చానెళ్లను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. అదే సమయలో పహల్గామ్ దాడిపై బిబిసి ప్రసారం చేసిన వార్తకు కూడా కేంద్రం తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేసిందని అధికారులు సోమవారం వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక పట్టణం పహల్గామ్ మైదాన ప్రాంతంలో ఈ నెల 22వ ఉగ్ర దాడి నేపథ్యంలో కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ సిఫార్సు మేరకు ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది. ఆ దాడిలో పర్యాటకులతో సహా 26 మంది వ్యక్తులు హతులైన విషయం విదితమే. ఉగ్రవాదులను తీవ్రవాదులుగా పేర్కొన్న బిబిసి ప్రసారం చేసే వార్తలను విదేశాంగ మంత్రిత్వశాఖ పర్యవేక్షించనున్నదని అధికారులు తెలిపారు. కేంద్రం నిషేధించిన పాక్ యూట్యూబ్ చానెళ్లు డాన్ న్యూస్, ఇర్షాద్ భట్టి, సమా టివి, ఎఆర్‌వై న్యూస్, బిఒఎల న్యూస్, రఫ్తార్, ది పాకిస్తాన్ రెఫరెన్స్, జియో న్యూస్, సమా స్పోర్ట్స్, జిఎన్ఎన్, ఉజెయిన్ క్రికెట్, ఉమర్ చీమా ఎక్స్‌క్లూజివ్, ఆస్మా షిరాజి, మునీబ్ ఫారూఖ్, సునో న్యూస్, రజీ నామా. 'జమ్మూ కాశ్మీర్‌లో పహల్గామ్ ఉగ్ర దాడి ఘటన నేపథ్యంలో భారత్‌పైన, దాని సైన్యం, భద్రతా సంస్థలపైన రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన అంశాలను. అసత్య, తప్పుదోవ పట్టించే కథనాలను ప్రసారం చేస్తున్నందుకు పాకిస్తానీ యూట్యూబ్ చానెళ్లను హోమ్ మంత్రిత్వశాఖ సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వం నిషేధించింది' అని అధికారులు వివరించారు. పహల్గామ్‌లో ఇటీవలి భీకర ఉగ్ర దాడికి సంబంధించి ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ బిబిసి ప్రచురించిన ఒక కథనంపై భారత ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ దాడిని 'తీవ్రవాదుల దాడి'గా అభివర్ణించడాన్ని కేంద్రం ఆక్షేపిస్తూ, బిబిసి పక్షపాత ధోరణిని ప్రదర్శిస్తోందని ఆరోపించింది. విదేశాంగ శాఖ ఈ మేరకు బిబిసి భారత్ విభాగం అధిపతి జాకీ మార్టిన్‌కు లేఖ రాసింది. 'కాశ్మీర్‌లో దాడి తరువాత భారతీయులకు వీసాలనే పాకిస్తాన్ రద్దు చేసింది' అనే శీర్షికతో బిబిసి ప్రచురించిన కథనంలో పహల్గామ్ ఘటనను ఉగ్రవాద చర్యగా పేర్కొనడానికి బదులు 'మిలిటెంట్ దాడి' అని ప్రస్తావించడంపై కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది వాస్తవాలను వక్రీకరించడమేనని, బాధితుల పట్ల అగౌరవాన్ని సూచిస్తుందని కేంద్రం తన లేఖలో పేర్కొన్నది. ఉగ్ర దాడి తీవ్రతను తగ్గించి చూపే యత్నం చేశారని ప్రభుత్వం విమర్శించింది. వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలని బిబిసికి సూచిస్తూ, ఈ నెల 22న పహల్గామ్‌లో జరిగిన దాడికి సంబంధించిన పూర్తి వివరాలను కూడా విదేశాంగ శాఖ తన లేఖతో పాటు- పంపింది. 'ఉగ్రవాదులను తీవ్రవాదులుగా పేర్కొనడంపై బిబిసికి ఒక లేఖ పంపడమైంది. ఎంఇఎ విదేశీ ప్రచార విభాగం బిబిసి వార్త పంపే తీరును పర్యవేక్షించనున్నది' అని అధికారి ఒకరు తెలియజేశారు. ఆ రోజు పట్టపగలు, రద్దీగా ఉన్న ప్రాంతంలో ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఆ ఘటనను ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి కూడా.

# రేవంత్‌కు కేసీఆర్ అండదండలు

### ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం

### బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి**

:రేవంత్‌కు కెసిఆర్ అండదండలు ఉన్నాయని, రేవంత్ ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు చేశారు. ఇద్దరి మధ్య అవగాహన ఉందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కేసీఆర్, రేవంత్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. ఉరితీసిన తప్పులేదని మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడినా.. రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ వెన్నంటి ఉన్నారని స్పష్టం అవుతుందని.. రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సపోర్ట్ చేస్తున్నారని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.. 5 సంవత్సరాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగాలని కేసీఆర్ అంటున్నారని.. అంటే ఆ రెండు పార్టీలు ఒకటే నని స్పష్టం అవుతుందన్నారు. వరంగల్ రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత స్పందించారు. కేసీఆర్ సభ కొండంత రాగం తీసి దిక్కుమాలిన పాట పాడినట్టుగా ఉందని విమర్శించారు. తెలంగాణ విధ్వంసానికి కారణం కేసీఆర్ అన్నారు. సభకోసం రూ.150 కోట్లు ఖర్చు చేసి కనీసం లక్ష మందిని కూడా జమ చేయలేక పోయారని ఆరోపించారు. సభ అట్టర్ ఫ్లాప్ అయింది. తెలంగాణ కు కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చింది కేసీఆర్ నీకు తెలియదా? అన్ని తెలిసి 11 రూపాయలు కూడా ఇవ్వలేదని పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. మీరు పాలివ్వలేదని తెలిసే మిమ్మల్ని ప్రజలు ఓడించారు. మావోయిస్టులను చర్చలకు పిలువలేదు కేసీఆర్... మీ ప్రభుత్వంలో ఎన్కౌంటర్ లు చేయలేదా? హింసను వీడనాడి జన జీవనంలోకి రావాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చెయ్యి.. అధికారం కోల్పోయి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు... గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపి ఆ తరవాత వాళ్ళను చంపింది నిజం కాదా... ఆ ప్రభుత్వంలో మీరు కూడా భాగస్వాములే కదా? తెలంగాణలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది అని పగటి కలలు కంటు-న్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు అసహ్యించుకుంటారు తప్ప మిమ్మల్ని అక్కున చేర్చుకోరు. బీర్ఎస్ మోడల్ అంటే దుర్మార్గం, కుటుంబ పాలన, విధ్వంసం, అరాచకం. కాళేశ్వరం గురించి కెసిఆర్ ఎందుకు మాట్లాడరు. అది ఎత్తిపోతల పథకం కాదు, తిప్పి పోతల పథకం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

### ఎక్కడా కానరాని మహిళలు

### కేసీఆర్ వ్యాఖ్యలపై చర్చకు సిద్ధం

### టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి**

:బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్ అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన,15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి.. చర్చకు ఎక్కడికి రమ్మన్నా వస్తా? ఫాం హౌస్ దాటి వచ్చే దమ్ముందా కేసీఆర్? అంటూ సవాల్ విసిరారు. రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.. ఆయన శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని.. నకిలీ గాంధీలు అనడం కేసీఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని మండిపడ్డారు.. కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీజేపీ - బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి నిదర్శనం బీజేపీపై కేసీఆర్ రెండు నిమిషాల ప్రసంగమని ఆరోపించారు. బీజేపీపై కేసీఆర్ విమర్శలు నెమలి పింఛంతో కొట్టినట్లు- ఉందని.. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ చట్టంపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుట్రపన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ బిక్షతో ముఖ్యమంత్రి అయ్యావు అంటూ కేసీఆర్‌ను విమర్శించారు. గాంధీ కుటుంబం పెట్టిన రాజకీయ భిక్షతో దొంగ పాస్ పోర్టుల బిజినెస్ చేసుకునే మీ కుటుంబం లక్షల కోట్లకు పడగలెత్తారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం కెసిఆర్ కి వెన్నతో పెట్టిన విద్య. పదేళ్లలో మీరు 60 వేల ఉద్యోగాలు ఇస్తే. మేము ఏడాదిలో 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి కేసీఆర్ కి గుండెల్లో గుబులు మొదలైంది. కేటీఆర్, హరీష్ రావు, కవిత ఆడుతున్న మూడు ముక్కల ఆటతో కేసీఆర్‌కి మతి భ్రమించిందని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.

# ద్రోహులుగా మిగిలిపోవద్దు

## జర్నలిస్టు సంఘ నాయకులు కొంతమంది డబుల్ బెడ్రూం సాధన దీక్షలను అపహాస్యం చేస్తున్నారు

## 15 వ రోజుకు చేరిన వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్ట్ రిలే నిరాహారదీక్షలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ తూర్పు జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ సాధన కోసం చేస్తున్న దీక్ష 15వ రోజుకు చేరాయి. టిఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ సంపూర్ణ మద్దతు తెలిపారు. యూనియన్లకు అతీతంగా అందరూ కలిసికట్టుగా వచ్చి ఈ దీక్ష కొనసాగిస్తే వారం రోజుల్లో అధికార పార్టీ నేతలు దీక్ష వద్దకు వచ్చేవారనీ ఒకరిద్దరు స్వార్థం కోసం యూనియన్లను అడ్డం పెట్టుకొని దీక్షను కొనసాగించకుండా వెనక నుండి చక్రం తిప్పుతున్నారనీ అలాంటివారు జర్నలిస్టుల ఉద్యమ ద్రోహులుగా ప్రకటించాలని తెలిపారు. ఇప్పటికైనా అలాంటి వారిని పక్కన పెట్టి అందరూ కలిసికట్టుగా వచ్చి జర్నలిస్టుల డబుల్ బెడ్రూం ఇండ్లు సాధించుకోవాలని అన్నారు.తన సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.దీక్షల్లో తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.డబుల్ బెడ్రూం ఇండ్లు సాధించేవరకు ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎంత మంది ఇబ్బందులకు గురి చేసిన న్యాయ శాంతి యుత దీక్షలు ఆపేది లేదని తేల్చి చెప్పారు.త్వరలో కలిసి వస్తున్న ప్రజా సంఘాలు,పౌర సమాజం తో ఐక్య ఉద్యమాలు బలోపేతం చేయడానికి వర్కింగ్ జర్నలిస్టులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

# కోతులు వీధి కుక్కల వల్ల మనుషుల ప్రాణాలు పోయిన పట్టించుకోని బల్దియా అధికారులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ లో కోతుల వల్ల మనుషుల ప్రాణాల హాని జరుగుతుంది, కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కూడా కోల్పోయిన వారు ఉన్నారు, పట్టించుకోని వరంగల్ జి డబ్ల్యూ ఎం సి అధికారులకు, ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పెడ చెవి పెడుతున్న మున్సిపల్ అధికారులు, రెండు రోజుల క్రితం వరంగల్ జిల్లా కడిపికొండ గ్రామంలో 65 సంవత్సరాల వృద్ధురాలిని, కోతులు చెయ్యి పై దాడి చేయగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స తీసుకోగా 8 కుట్లు పడినాయి కొత్తవాడలో ఒక బాలుడు పై కోతులు దాడి చేయగా చేయికి గాయమై తల్లడిల్లుతున్న బాలుడు, వరంగల్ నగరంలో వీధి కుక్కల గురించి చెప్పనవసరం లేదు, కుక్కల వల్ల పసిపిల్లల ప్రాణాలు వదిలిన సందర్భాలు ఉన్నాయి, అయినా మున్సిపల్ అధికారులకు పట్టింపు లేదు ఇకనైనా కోతులను కుక్కలను పట్టి వాటిని మనుషులు తిరగని దూర ప్రదేశాలకు తరలించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ కు. బిఎస్పి వరంగల్ జిల్లా అధ్యక్షులడు బస్కె నాగరాజు,ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్ జిల్లా నాయకులు. రాజేంద్రప్రసాద్ రాంబాబు లు బల్దియా కమిషనర్ ను కలిసి గ్రీవెన్స్ లో వినతి పత్రం సమర్పించారు.

# మరణించిన పోలీస్ కుటుంబాలకు భద్రత చెక్‌లను అందజేసిన సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ పలు కారణాలతో గత సంవత్సరం మరణించిన ఏ.ఎస్.ఐ మల్లికార్జున్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రమేష్ కుటుంబాలకు పోలీస్ భద్రత విభాగం మంజూరు చేసిన 7లక్షల89వేల920 రూపాయల చొప్పున చెక్కులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా చెక్కును మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మరణించి పోలీస్ సిబ్బంది కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం అదనపు డీసీపీ రవి, రామకృష్ణ స్వామి, సూపరింటెండెంట్ రామాదేవి పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ సాయిబాబా అధ్వర్యంలో వరంగల్ సభకు తరలించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ఆదివారం రోజున వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు జెండా బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి అనంతరం భారీ జన సమ్మోహానం తో డప్పుల చెప్పుళ్లతో, బాణసంచ కాల్చుకుంటూ తన కార్యకర్తలు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్ల తో కలిసి సభకు ఏర్పాటు చేసిన బస్సు లలో సభకు బయలుదేరిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్



కొమిరిశెట్టి సాయిబాబా బిఆర్ఎస్ పార్టీ 25 యేండ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేసారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ కోసం ప్రజలంతా ఎదురు చూస్తున్నారని, పాలనా అనుభవం , అవగాహన లేని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందని, అతి త్వరలో మళ్ళీ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గచ్చిబౌలి డివిజన్ మరియు కొండాపూర్ డివిజన్ నాయకులు, మహిళా నాయకురాలు, తెలంగాణ ఉద్యమ కారులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# పాఠశాల తరగతి గదుల్లోనే భారత దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది

## విశ్రాంత ఐ.పీ.ఎస్ అధికారి,వి.వి లక్ష్మీనారాయణ,సినీ గేయ రచయిత ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్

## ఘనంగా ఓయాసిస్ పాఠశాల రూబీ జూబిలి వేడుకలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ నగరంలోని దేశాయిపేట రోడ్ లో గల ఒయాసిస్ పాఠశాలలో 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం రాత్రి ఒయాసిస్ రూబీ జూబిలీ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రిటైర్ట్ సి.బి.ఐ. జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థుల భారత భవిష్యత్తు ఆధారపడుతుందని పాఠశాలలు ప్రయోగశాలలుగా ఉంటాయని తెలిపారు. విద్యార్థులకు సమయం సంస్కారం విలువలు తల్లిదండ్రులు నేర్పించాలని తెలిపారు. అమ్మానాన్నలు గురువుల ప్రోత్సాహంతో నరేంద్రుడు వివేకనందునిగా గొప్ప పేరు సంపాదించుకున్నాడని వివరించారు. విద్యారంగంలో వినూత్న మార్పులకు ఉపాధ్యాయులే నవ్య విద్యా సేద్యాన్ని చేయించి విద్యార్థులకు ఆధునిక అభ్యసన అధ్యయన విధానాలను నేర్పుతూ ఒయాసిస్ పాఠశాల ఎదగడం అభినందనీయమని తెలిపారు. గౌరవ అతిథులుగా విచ్చేసిన ఆస్కార్ అవార్డు గ్రహీత సినీ గేయ రచయిత కె.చంద్రబోస్ మాట్లాడుతూ వరంగల్ నేల గాలి, నీరు, సంస్కృతి వాతావరణంలో పుట్టడం గర్వపడుతున్నానని తెలిపారు. వరంగల్ పోరాట పఠిమ కలిగిన చల్లగరిగ గ్రామంలో పుట్టి 870 సినిమాలకు 3800 పాటలు వ్రాయడం జరిగిందనీ. సాహిత్యంపై పట్టుదల సాధన విషయాలను వివరించారు. 95 భారత చిత్రానికి అస్కార్ అవార్డు రావడం అందరి కృషిని తెలిపారు. సృజనాత్మకత విలువల తూకంలో అధ్యయన మార్గాలను వేసి అర్థవంత అభ్యాసం చేసి సమగ్ర పాఠ్యరూపకల్పనతో సంస్కరణ ప్రణాళిక సరళిలో విద్యార్థులను నవ డిజిటల్ యుగమునకు విద్యార్థులను సిద్ధం చేయడం హర్షణీయమని తెలిపారు. వేడుకలకు అధ్యక్షత వహించిన ఒయాసిస్ విద్యాసంస్థల చైర్మన్ డా.జె.యస్.పరంజ్యోతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థినిన ప్రయోజకునిగా ప్రగతి బాటలో నడిపించుటకు విపత్కర పరిస్థితుల్లో వినూత్నంగా ఆలోచన చేసి ఒయాసిస్ విద్యా క్షేత్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వేడుకలలో పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన నాయకులను, పూర్వ ఉపాధ్యాయులను తదితరులను సన్మానించారు.అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరింపజేశాయి. ముఖ్యంగా రూబీ జూబిలీ రూపకల్పన నృత్యం ఆకర్షణీయంగా సాగింది. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల నుండి పూర్వ విద్యార్థులు, ఇతర రాష్ట్రాల నుండి విద్యావేత్తలు, వివిధ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు, పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళి..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కాశ్మీర్ పహాల్గాం లోని ఉగ్రవాదుల దాడిలో అమరులైన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ.. హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు. గోపినగర్ హనుమాన్ దేవాలయం నుండి.. చందానగర్ శ్రీదేవి థియేటర్ వద్ద నుండి.. పీజేఆర్ స్టేడియం నుండి వేరువేరుగా ప్రారంభమైన మూడు శాంతి ర్యాలీలు బిహెచ్ఇఎల్ చౌరస్తా వరకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్యలో పాల్గొన్న హిందువులు అక్కడ కొవ్వొత్తులు వెలిగించి 2 నిమిషాలు మౌనం పాటించి పహల్గాం మృతులకు నివాళులు అర్పించారు. ఈ ర్యాలీలో సంఘ్ పరివార్ కార్యకర్తలు, వివిధ పార్టీల నేతలు, పతంజలి యోగ సమితి సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ఉగ్రవాదుల దుశ్చర్యపై మండిపడ్డారు. పాకిస్తాన్ ద్వంద్వ నీతి పై ధ్వజమెత్తారు. హిందువా కాదా అని తెల్చుకొని మరి కాల్చి చంపడం అమానుషమని అన్నారు. హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న పశ్చిమ బెంగాల్లో హిందువులను తమ స్వస్థలాల నుండి తరిమి కొట్టారని.. ఈరోజు కాశ్మీర్ లోని పహల్గంలో ఏకంగా పేర్లు అడిగి, కల్మా చదివించి, దుస్తులు విప్పదీసి మరి హిందువులపై దాడి చేయడాన్ని ప్రపంచం మొత్తం చూసిందని వాపోయారు. సమాజంలోని ప్రతి వర్గం వారు ఈ దుశ్చర్యను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాకిస్తాన్ కు తగిన గుణపాఠం నేర్పించాలని మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వెన్నులో వణుకు పుట్టించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు.



# పెంపుడు జంతువుల ఆరోగ్య ప్రయోజనాలకోసమే మా ఫుడ్ తయారు అవుతుంది..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి ..**

పెంపుడు జంతువుల ఆహారంతో మా ప్రయాణంలోని మొదటి దశలో పెంపుడు జంతువుల జీవితచక్రంలోని ప్రతి దశకు ఆరోగ్యకరమైన పెంపుడు జంతువుల పోషణను అందించడం ద్వారా ఈ అంతరాన్ని తగ్గించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. తదుపరి దశలో పెంపుడు జంతువులకు వివిధ ఆరోగ్య పరిస్థితులకు అనుకూలీకరించిన పరిష్కారాలను పరిచయం చేస్తాము, పెంపుడు జంతువుల లక్ష్య పోషకాహార అవసరాలకు విస్తృత శ్రేణి పరిష్కారాలను అందిస్తాము అని అన్నారు. న్యూట్రిషన్ ఎన్ ఎక్స్ టి ఇప్పుడు పేరెంట్ 360 మరియు ప్రొవెట్ అప్లికేషన్‌లతో డిజిటల్ పెంపుడు జంతువుల సంరక్షణ పర్యావరణ వ్యవస్థను కూడా ఆవిష్కరించింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్ పేరెంట్ 360 ప్రతి పెంపుడు జంతువు తల్లిదండ్రులకు తమ ప్రేమ మరియు సంరక్షణను తమ ప్రియమైన పెంపుడు జంతువులకు విస్తరించడానికి 24/7 మద్దతు వ్యవస్థను అందిస్తుంది. ఈ డిజిటల్ యాప్ పెంపుడు జంతువులకు నిర్దిష్ట పోషకాహారం మరియు శరీర స్థితి విశ్లేషణ సాధనాలు, ఆరోగ్యం మరియు టీకా రికార్డులు మరియు షెడ్యూలర్లు, యాక్టివిటీ ట్రాకర్లు, వీడియో కాల్ ద్వారా వెటర్నరీ డాక్టర్లను కలవటం , హోమ్ మరియు క్లినిక్ సందర్శనలు, కమ్యూనిటీల నిర్మాణం , మార్కెట్‌ప్లేస్ మరియు పెంపుడు జంతువుల తల్లిదండ్రులకు 24/7 మద్దతు ఇవ్వడానికి ఏఐ ఆధారిత చాట్‌బాట్ ద్వారా పశువైద్యులతో కనెక్ట్ అవుతుంది. ప్రోవెట్ ' డిజిటల్ అప్లికేషన్ ప్రతి వెటర్నరీ ప్రాక్టీషనర్‌కు అంతర్నిర్మిత విశ్లేషణలు మరియు పెంపుడు జంతువుల తల్లిదండ్రులతో 24/7 సజావుగా కనెక్టివిటీతో ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్‌ను అందిస్తుంది. ఈ డిజిటల్ యాప్‌లు అన్ని పెంపుడు జంతువుల తల్లిదండ్రులు మరియు వెటర్నరీ ప్రాక్టీషనర్లకు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. ప్రతి పెంపుడు జంతువు, ఒక కుటుంబ సభ్యుడు ఏ విధంగా అయితే అర్హమైన పోషణ, ఆరోగ్యం, సంరక్షణ మరియు శ్రద్ధను పొందుతారో అదే విధమైన విశ్వసనీయ పర్యావరణ వ్యవస్థను సృష్టించడం మా లక్ష్యం.పశువైద్య నైపుణ్యంలో బలమైన పునాది మరియు పెంపుడు జంతువుల జీవితాలను మెరుగుపరిచాలనే హృదయపూర్వక లక్ష్యంతో, న్యూట్రిషన్ ఎన్ ఎక్స్ టి యొక్క తాజా ఆఫర్ పెంపుడు జంతువుల సంరక్షణ పరిశ్రమలో శాశ్వత ప్రభావాన్ని చూపడానికి సిద్ధంగా ఉంది.

# ఇందిరమ్మ ఇల్లు వచ్చిన ప్రతి వ్యక్తికి న్యాయం చేయాలని ఎంపీ కి వినతి



చేర్యాల, అక్షిత ప్రతినిధి: ఇందిరమ్మ ఇల్లు వచ్చిన ప్రతి వ్యక్తికి న్యాయం చేయాలని కోరుతూ సోమవారం హైదరాబాదు క్యాంప్ ఆఫీసులో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని చేర్యాల కాంగ్రెస్ నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇల్లు మంజూరైన అర్హులకు రిజిస్ట్రేషన్ పేపర్లు లేనందున సదా బైనమా పేపర్లతోటి ఇల్లు నిర్మించుకోవడానికి మంజూరు ఇవ్వాలని, అలాగే పాత ఇల్లు గ్రామపంచాయతీలో గాని చేర్యాల మున్సిపాలిటీలో గాని ఇంటి నెంబర్ ఉంటే ఇళ్ల పక్కన ఉన్న వారి సొంత జాగాలో ఇల్లు నిర్మించుకొనుటకు అనుమతి ఇవ్వడం లేదని, వారి ఇంటి నెంబర్ తోటి ఖాళీ స్థలాన్ని ధ్రువీకరణ చేసుకొని ఇల్లు మంజూరు ఇవ్వాలని చాలామందికి ఇంటి రిజిస్ట్రేషన్ పేపర్లు లేనందున మంజూరైన ఇళ్లను కోల్పోయే ప్రమాదం ఉందని, అధికారులు ఇల్లు రిజిస్ట్రేషన్ పేపర్లు లేనందున ఇల్లు క్యాన్సల్ చేస్తామని అంటున్నారని ఎంపీకి తెలిపారు. ఈ విషయంపై ఎంపీ స్పందించి వెంటనే సిద్దిపేట కలెక్టర్ కి ఫోన్ ద్వారా మాట్లాడుతూ లబ్ధిదారులందరికీ డాక్యుమెంటేషన్ ఇల్లు వచ్చిన ప్రతి వ్యక్తికి న్యాయం జరిగేలా చూడాలని కలెక్టర్ కి సూచించడం జరిగింది.


www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# నవ కాశ్మీరం నుంచి పహల్గాం దాకా

**జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రవాద దాడి భారత దేశాన్నే కాక ప్రపంచాన్నే దిగ్భ్రాంతికి గురిచేసింది. ఉగ్ర దాడిలో ఇంత పెద్ద సంఖ్యలో అమాయకులు బలికావడం ఇటీవలి కాలంలో ఇదే మొదటిసారి. ప్రకతి సౌందర్యానికి, పర్యాటకానికి పేరుగాంచిన మినీ స్విట్జర్లాండ్‌లో ఆహ్లాదకరంగా యాత్రకు వెళ్లిన పౌరులను చుట్టుముట్టి తలలో కాల్చి మరీ ప్రాణాలు తీయడం భయోత్పాతం సృష్టించడం కోసమే. మృతుల మత విశ్వాసాలను తెలుసుకొని మరీ హత్య చేశారన్నది మీడియాలో ప్రధానంగా వెల్లడవుతున్న కథనం. దీన్నిబట్టి ఇది మతపరమైన దాడిగా చిత్రించే ప్రయత్నాలు కూడా ఆయా శక్తులు తీవ్రం చేస్తున్నారు. ఈ ఘాతుకానికి కారణమైన ద రెసిస్టెన్స్ ఫోర్స్ (టీ.ఆర్.ఎఫ్) లష్కరితోయిబాకు ముసుగు మాత్రమేనని నిఘా వర్గాలు చెబుతున్నాయి.**

వాస్తవానికి జాతి, మత, కుల, సాంస్కృతిక తదితర ముద్రలతో దురభిమానాలను రగిలించి ప్రజలను విభజించటం, విద్వేషాలు పెంచడం కుటిల రాజకీయాలలో భాగమే. పహల్గాం మారణకాండ భారతదేశాన్ని దెబ్బతీయటానికి జరిగిందేగాక మతపరమైన ఉద్వేగాల వైపు మళ్ళించటం నిజంగానే ఒక పెద్ద కుట్ర. ఉగ్రవాద బృందాలలోనూ ఒక ఆదిల్ ఉండగా ఈ నరహంతకుల బారి నుంచి యాత్రికులను కాపాడేందుకు సాహసంతో ప్రాణాలర్పించిన పోనీ రైడర్ పేరు కూడా ఆదిల్. తన కొడుకు ఉగ్రవాదుల నుంచి యాత్రికులను రక్షించినందుకు గర్విస్తున్నానని ఆదిల్ తండ్రి మహమ్మద్ గొప్పగా చెప్పారు. పాకిస్తాన్ సైన్యాధిపతి జనరల్ మునీర్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వెంటనే ఈ ఘాతుకం జరగడం కూడా యాదృచ్ఛికం కాదు. తన మనుగడ కోసం మరోసారి కాశ్మీర్‌లో చొరబాట్ల ద్వారా తీవ్రవాదాన్ని ఎగదోసేందుకు పాకిస్తాన్ సైనిక శక్తులు ఇదే సరైన అదను అని భావించినట్టు కనిపిస్తుంది. కాశ్మీర్‌లో మా మూలనరం అలాగే ఉన్నదని జనరల్ మునీర్ ప్రకటించిన రెండు మూడు రోజుల్లోనే ఇంతటి హత్యాకాండ జరిగింది. ఎప్పుడో మహమ్మద్ అలీ జిన్నా, గోల్వాల్కర్ వంటి వారు ముందుకు తెచ్చిన ద్విజాతి సిద్ధాంతాన్ని కూడా జనరల్ మునీర్ ప్రస్తావించటం దుర్బుద్ధితోనే. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రాజకీయ, ఆర్థిక, దుస్సాహస చర్యలు టారిఫ్ యుద్ధాలతో ప్రపంచం తికమక పడుతున్న సమయంలోనే-ఆ దేశ ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ పన్నెండేళ్ల తర్వాత భారత సందర్శనకు వచ్చిన సమయంలోనే ఈ అమానుషానికి పాల్పడటంలో స్పష్టమైన, కచ్చితమైన, రాజకీయ, వ్యూహాత్మక సంకేతాలు ఉన్నాయి. కాశ్మీర్‌లో పర్యాటక రంగం పునరుద్ధరణ జరగకుండా ఆదిలోనే అడ్డుకోవడం దుండగుల పథకంగా



కనిపిస్తుంది. ఎందుకంటే పారిశ్రామిక, వ్యవసాయ అవకాశాలు, అభివృద్ధి లేని ఆ రాష్ట్రంలో పర్యాటకమే ప్రధాన జీవనోపాధిగా కొనసాగుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు సంకేతాలు పంపడానికి కూడా టూరిస్టులపై దాడి ప్రభావం చూపుతుంది. ఇద్దరు తెలుగువారు కూడా ఈ హత్యాకాండలో బలయ్యారు.

### ఉద్రిక్తతలకు పరాకాష్ట

సహజంగానే భారతదేశం దీనిపై తీవ్రంగా స్పందించింది. సౌదీ అరేబియా నుంచి ముందుగానే వచ్చేసిన ప్రధాని మోడీ తగు సమాధానం ఇస్తామని ప్రకటించారు. ఆ మరుసటి రోజు బీహార్ లోని మధువనిలో రాజకీయ సభలో మాట్లాడుతూ ప్రధానమంత్రి ఊహించలేని స్థాయిలో తమ జవాబు ఉంటుందని హెచ్చరించారు. ఆ టెర్రరిస్ట్ గడ్డను తుడిచేస్తామని ప్రకటించారు. 1960 నుంచి మూడు యుద్ధాలు తట్టుకొని కొనసాగుతున్న సింధూ జలాల ఒప్పందం నిలిపివేస్తున్నట్లు ఇండియా ప్రకటించింది. దేశంలోని పాకిస్తానీలు వెంటనే వెనక్కి వెళ్లాలని ప్రభుత్వం అల్టిమేటం జారీ చేసింది. పాక్ జాతీయుల వీసాలను రద్దు చేసింది. తమ తమ రాష్ట్రాల్లోని పాకిస్తాన్ పౌరులను గుర్తించి పంపేయాలని అధికారులను ఆదేశించింది. సైనిక దళాల ప్రధాన అధికారి ద్వివేది కాశ్మీర్‌లో పర్యటించి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సక్సేనాతో చర్చలు జరిపారు. సరిహద్దుల్లో కాల్పుల ఘటనలు, ఒక ఉగ్రవాది ఇల్లు పేల్చివేత అటు ఇటు మరికొన్ని మరణాలు సంభవించాయి. ఇందుకు ప్రతిగా పాకిస్తాన్ ప్రభుత్వం సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేయడం అంటే యుద్ధం ప్రకటించడమేనని పాకిస్తాన్ వ్యాఖ్యానించింది. 1972 ఇందిరా గాంధీ, భుట్టోల సిమ్లా ఒప్పందం ఇరు దేశాలు సమస్యలను ద్వైపాక్షిక చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, మరో దేశానికి చోటు ఇవ్వరాదని నిర్దేశిస్తున్నది. దాని రద్దు పర్యవసానాలు చాలా వుంటాయి. అదే విధంగా పాకిస్తాన్ భారత విమానాలకు గగనతలాన్ని మూసివేసింది. అమెరికాతో సహా ఇరుగు పొరుగు దేశాలు ఉగ్రదాడిని ఖండించాయి. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి గుటెరస్ రెండు దేశాలు సంయమనం చూపాలని పిలుపునిచ్చారు. ఇలా ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరాయి.

### రాజకీయ నేపథ్యం

దేశంలో వక్ఫ్ చట్టం, ప్రార్థనా స్థలాల చట్టం మార్పులు రాజకీయ న్యాయ పోరాటాలకు దారితీస్తున్న సమయం. పెద్ద రాష్ట్రాలైన బీహార్, ఉత్తర ప్రదేశ్ తర్వాత కేరళ, బెంగాల్, గుజరాత్, తమిళనాడు వంటివి వరుసగా ఎన్నికలకు వెళుతున్న సందర్భం. ఒకే దేశం ఒకే ఎన్నిక వంటి రాజకీయ, రాజ్యాంగ అంశాలు చర్చ నడుస్తున్న సమయం. మరీ ముఖ్యంగా కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చబడిన జమ్ముకాశ్మీర్‌లో తొలిసారిగా ఎన్నికైన ఓమర్ అబ్దుల్లా నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం హయాంలో కాశ్మీర్ జీవనాధారమైన పర్యాటక రంగం ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటూ వేసవి యాత్రికుల సందడి పెరుగుతున్న సమయం. మరో రెండు మాసాల్లో జులైలో అమర్‌నాథ్ యాత్ర కూడా ప్రారంభం కానుంది. మరో వంక చూస్తే పాకిస్తాన్ ఆర్థికంగా పూర్తి దివాలా తీసి రాజకీయ అస్థిరతలో అంత: కలహాల్లో చిక్కి సైన్యం పట్టు పెరుగుతున్న తరుణం. ప్రజల మద్దతుతో ఎన్నికైన ఒమర్ ప్రభుత్వం నిలదొక్కుకోవడానికి సహకరించకపోగా కేంద్రం సర్వాధికారాలు గుప్పిట్లో పెట్టుకోవడం వల్ల ఉపాధి అవకాశాలు పెరక్క అసంతృప్తి వ్యాపిస్తున్నదని పరిశీలకులు చెబుతూ వచ్చారు. ప్రశాంతత నెలకొనగానే కాశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర ప్రతిపత్తిని ఇస్తామని సుప్రీంకోర్టుకు పార్లమెంటుకు హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం దాన్ని వెంటనే అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని బలోపేతం చేయాలని ప్రజాస్వామ్య శక్తులు కోరుతూ వచ్చాయి. శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో స్థానిక ప్రజల ముఖ్యంగా యువత స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు ఆటంకం కల్పించడంపై ఆందోళన వ్యక్తమవుతూ వస్తోన్న సమయంలో ఈ దాడి అనేక విధాల కాశ్మీర్‌ను మరింతగా కష్టాలపాలు చేసే ప్రమాదం పొంచి వుంది.

---

# మొగుళ్లకుంటలో అక్రమ కబ్జాలు

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం**

**దోబీ ఘాట్‌లో అక్రమ నిర్మాణాలు**

**నాయకుల కనుసన్నల్లో కోట్లవిలువైన భూముల పంపకాలులి**

**గాజులరామారం సర్కిల్ అధికారుల చర్యలు శూన్యం**

**పెరిగిపోతున్న అక్రమ కబ్జాలు**

**జీహెచ్ఎంసి అనుమతి లేకుండా 29కి పైగా నిర్మాణాలు**

**కళ్ళు మూసుకున్న కమీషనర్**

**రాజకీయ నాయకులు చేతుల్లోకి ప్రభుత్వ స్థలాలు**

**నోటీసులతోనే పర్మితం అవుతున్న అధికారులు**

**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజుల రామారం సర్కిల్ అధికారుల నిలువెత్తు నిదర్శనం మొగుళ్ళ కుంట లో అక్రమ నిర్మాణలకు తెర లేపింది. చింతల్ డివిజన్ పరిధిలోని మొగుళ్లకుంట, దోబీ ఘాట్ ప్రాంతాలు ప్రస్తుతం అక్రమ కబ్జాలకు అడ్డాగా మారాయి. కోట్లు విలువైన ప్రభుత్వ భూములు రాజకీయ నాయకుల అండదండలు ఆశీర్వాదంతో భూ మాఫియాల చేతుల్లోకి వెళ్లిపోతున్న దుస్థితి నెలకొంది. ప్రజలకు సేవలు అందించాల్సిన నాయకులు చట్టాలను పక్కనబెట్టి ప్రభుత్వ స్థలాలను హస్తగతం చేసుకుంటూ మాసిపోతున్నారు.

### సర్వే నంబర్ 148 లో అక్రమ నిర్మాణాల హవా

చింతల్ డివిజన్ సర్వే నంబర్ 148లో ఉన్న మొగుళ్లకుంట బఫర్ జోన్, ఎఫెక్టెడ్ ల్యాండ్ పరిధిలో దాదాపు 2000 గజాల కోట్ల రూపాయలు విలువ చేసే భూమి లో 20కి పైగా అక్రమ నిర్మాణాలు వెలసి ప్రజలను ఆశ్చర్యపరిచాయి. నవంబర్ నెల నుంచి ఇప్పటి వరకు 29కి పైగా నిర్మాణాలు జీహెచ్ఎంసి అనుమతులు లేకుండా చేపట్టబడ్డాయి. అయినా, సంబంధిత అధికారులు గాజులరామారం సర్కిల్ అధికారులు దాదాపు కనీస స్పందన చూపించలేదు. ఇదే సమయంలో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### దోబీ ఘాట్ కబ్జా కథనం : ఎవరి వాటాలు వారికే

రజకులకు బ్రతుకు దెరువుగా అప్పట్లో అప్పగించిన దోబీ ఘాట్ స్థలం ఇప్పుడు అక్రమ నిర్మాణాలకి వేదిక అయింది. అన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ తమ వాటాలను పంచుకొని భూమి విలువ పెరిగిన సమయంలో అమ్మకాలు జరిపి మిగిలిన సమాజాన్ని మోసం చేస్తున్నారు. ప్రభుత్వ గెజిటెడ్ నిబంధనలను ఉలంగించి జరిగిన ఈ అక్రమాలు పాలక వ్యవస్థ మీద నమ్మకాన్ని నాశనం చేస్తున్నాయి.

### రాజకీయ నాయకుల కనుసన్నల్లో అక్రమ భూ వ్యాపారం



ప్రత్యక్షంగా నాయకులు రంగంలోకి దిగకపోయినా, వారివారి అనుచరుల ద్వారా భూములను ఆక్రమిస్తూ అధిక లాభాలను చందిస్తున్నారు. నాయకుల చెంత ఆశీస్సులతో కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. ఈ వ్యవహారంలో అధికారుల మౌనం, రాజకీయ ఒత్తిళ్ల మధ్య అధికార యంత్రాంగం చేతులెత్తేసినట్టే కనిపిస్తోంది.

### గాజులరామారం సర్కిల్ మునిసిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం

అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు మునిసిపాలిటీ అధికారులు మద్దతుగా ఉండాల్సినప్పుడు, గాజులరామారం మునిసిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగం కేవలం "నోటీసులు ఇచ్చాం" అనే వాదనతో తప్పించుకుంటోంది. మూడుసార్లు నోటీసులు ఇచ్చామని, స్పీకింగ్



ఆర్డర్ జారీ చేశామని చెప్పుకున్నా, కబ్జాదారులు మాత్రం నిర్మాణాలను వేగంగా కొనసాగిస్తున్నారు.

### డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి వివరణ

గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ, "మూడు నోటీసులు ఇచ్చాము , స్పీకింగ్ ఆర్డర్ ద్వారా చట్టపరమైన ప్రక్రియలు పూర్తయ్యాయి. పై అధికారుల అనుమతి తీసుకుని, పోలీస్ ప్రొటెక్షన్ తో త్వరలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తాం," అని పేర్కొన్నారు. కానీ ఇప్పటి వరకు కూల్చివేత చర్యలు మాత్రం కనిపించకపోవడం గమనార్హం.

### బీజేపీ నేతల ఆందోళనలు

అక్రమ కబ్జాలను నిరోధించడంలో అధికారుల వైఫల్యంపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. "దోబీ ఘాట్ స్థలాన్ని అక్రమ కబ్జాదారుల చేతిలో వదిలేయడం అన్యాయం. గాజులరామారం మునిసిపాలిటీపై, రెవిన్యూ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలి," అని వారు డిమాండ్ చేస్తున్నారు. త్వరలో హైదరాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని కూడా ప్రకటించారు.

### చెరువులపై కూడా మాఫియా కన్ను

ఒక్క మొగుళ్లకుంటే కాదు, చుట్టుపక్కల ఉన్న అనేక చెరువులు, కుంటలు కూడా రాజకీయ ఆశ్రయంతో అక్రమ నిర్మాణాలకు వేదిక అవుతున్నాయి. వేటాడుతున్న భూ మాఫియాలు అధికార యంత్రాంగాన్ని చేతిలో వేసుకొని, ప్రభుత్వ స్థలాలను ప్రైవేట్ సంపత్తిగా మలచేస్తున్నాయి.

### ప్రజల నిరసనలు

ప్రస్తుతం చింతల్, మొగుళ్లకుంట ప్రాంతాలు అక్రమ భూ కబ్జాల ముప్పుకు గురవుతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోకపోతే ఈ స్థితి మరింత భయంకరంగా మారే ప్రమాదం ఉంది. ప్రజా ప్రయోజనాలను కాపాడేందుకు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, జీహెచ్ఎంసి, రెవిన్యూ శాఖల సమన్వయంతో అక్రమ నిర్మాణాలను నిర్మూలించకపోతే రాబోయే రోజుల్లో సామాన్య ప్రజానీకం జీవించేందుకు స్థలం లేకుండా పోయే పరిస్థితి తలెత్తనుంది. ఇలా కొనసాగితే భవిష్యత్ తరాలకు మిగిలే ప్రభుత్వ ఆస్తులే మాయం అవుతాయి. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలి," అంటూ పలువురు కాలనీ వాసులు హృదయవిదారకమైన మాటలు చెప్పారు. అక్రమ నిర్మాణాల వల్ల కాలనీలో నీటి నిల్వలు తగ్గిపోవడం, పర్యావరణ ముప్పు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# అభిమానులకు గుడ్‌న్యూస్..

## 94 మ్యాచ్‌లతో ఐపీఎల్ పండుగ..!

**అక్షిత ప్రతినిధి :**

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు ప్రతి ఏడాది ఆదరణ పెరుగుతోంది. టీ20ల్లో అతి పెద్ద క్రికెట్ పండుగగా పేరొందిన ఈ మెగా లీగ్ మండు వేసవిలో క్రీడాభిమానులను అలరిస్తోంది. ఐపీఎల్‌ను మరింత ఆకర్షణగా మార్చేందుకు బీసీసీఐ కీలక నిర్ణయానికి వచ్చింది. త్వరలోనే 94 మ్యాచ్‌లు ఆడించాలని భారత బోర్డు భావిస్తోంది. అన్నీ కుదిరితే 2028 నుంచే మ్యాచ్‌ల సంఖ్య పెంచేందుకు బీసీసీఐ సన్నాహకాలు చేస్తోందని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ (%ూతీబఅ ఇష్ట్రబఝశ్రీ%) వెల్లడించాడు. అయితే.. ఫ్రాంచైజీల సంఖ్య మాత్రం పెంచబోమని ఆయన స్పష్టం చేశాడు.'ఐపీఎల్‌కు ఎంతో క్రేజ్ ఉంది. అందుకే మ్యాచ్‌ల సంఖ్యను పెంచాలనుకుంటున్నా. 2028 నుంచే 94 మ్యాచ్‌లతో లీగ్‌ను నిర్వహించాలనే ఉద్దేశం ఉంది. ఈ విషయమైన ఐసీసీ, బీసీసీఐ సభ్యులతో చర్చిస్తున్నాం. ఐసీసీ ఈవెంట్లు, ద్వైపాక్షిక సిరీస్‌లతో పాటు ఫ్రాంచైజీ క్రికెట్‌ను కూడా ఫ్యాన్స్ ఆదరిస్తున్నారు.సో.. ఎక్కువ మ్యాచ్‌లు ఆడించడం ద్వారా వాళ్లకు మరింత వినోదాన్ని పంచాలనేది మా ఆలోచన. కాబట్టి.. ప్రస్తుతం 74 మ్యాచ్‌లతో సాగుతున్న ఐపీఎల్‌ను దశలవారీగా 84 నుంచి 94 మ్యాచ్‌లకూ తీసుకెళ్లాలని భావిస్తున్నాం. అప్పుడు.. ప్రతి జట్టు సొంత గడ్డపై, ప్రత్యర్థి గడ్డపై రెండేసి మ్యాచ్‌లు ఆడేందుకు వీలుంటుంది అని ధుమాల్ వివరించాడు. మ్యాచ్‌ల పెంపు గురించి హింట్ ఇచ్చిన ధుమాల్ జట్ల సంఖ్యను మాత్రం పెంచబోమని తేల్చి చెప్పాడు. అంటే.. ఇప్పుడున్న 10 ఫ్రాంచైజీలతోనే ఐపీఎల్ 2028 జరుగనుందన్నమాట.

### ఆరంభ సీజన్‌లో 59

టీ20ల్లో సంచలనం రేకెత్తించిన ఐపీఎల్ ఆరంభ సీజన్(2008)లో 59 మ్యాచ్‌లు నిర్వహించారు. 8 జట్లు పోటీపడగా రాజస్థాన్ రాయల్స్ ట్రోఫీని ఎగరేసుకుపోయింది. 2010లో మ్యాచ్‌ల సంఖ్య 60కి చేరింది. ఆ తర్వాతి ఎడిషన్‌లో 74 మ్యాచ్‌లు. 2012లో 76 మ్యాచ్‌లు ఆడించారు. అయితే.. 2014 నుంచి 2021 వరకూ 60 మ్యాచ్‌లతోనే టోర్నీ ముగించారు. అయితే.. 2022లో గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీలతో కలిపి 10 జట్లు బరిలోకి దిగడంతో మ్యాచ్‌ల సంఖ్యను మళ్లీ 74కు పెంచారు. మ్యాచ్‌ల సంఖ్య పెంపుపై బ్రాడ్‌కాస్టర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. డబుల్ హెడర్స్ ఎక్కువగా కవర్ చేయాల్సి వస్తుందనేది వాళ్ల వాదన. కానీ, బీసీసీఐ, ఐపీఎల్ పాలక వర్గం మాత్రం మ్యాచ్‌లను పెంచేందుకే మొగ్గు చూపుతోంది.






## ఆట



## గిల్, బట్లర్ అర్ద శతకాల మోత .. రాజస్థాన్ ముందు భారీ లక్ష్యం..?

**అక్షిత ప్రతినిధి :**

వరుస విజయాలతో జోరుమీదున్న గుజరాత్ టైటాన్స్( మరోసారి భారీ స్కోర్ కొట్టింది. శుభ్‌మన్ గిల్(84)కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. జోస్ బట్లర్(50 నాటౌట్) తన విధ్వంసాన్ని కొనసాగించి అర్ధ శతకంతో రెచ్చిపోయాడు. ఆఖర్లో వాషింగ్టన్ సుందర్(13) ధనాధన్ ఆడగా.. ఆర్చర్ వేసిన 20వ ఓవర్లో రాహుల్ తెవాటియా(9) సిక్సర్ బాదడంతో గుజరాత్ స్కోర్ 200 దాటింది. ఇన్నింగ్స్ ఆఖరి బంతికి బట్లర్ రెండు పరుగులు తీయగా గిల్ బృందం నిర్ణీత ఓవర్లలో 209 పరుగులు చేసింది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన రాజస్థాన్ విజయంతో పరువు కాపాడుకుంటుందా? గుజరాత్ బౌలర్లకు దాసోహం అవుతుందా? అనేది చూడాలి.జైపూర్‌లో రాజస్థాన్ రాయల్స్ బౌలర్లు తేలిపోయారు. గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు చెలరేగగా భారీగా పరుగులిచ్చారు. టాస్ ఓడిన గుజరాత్‌కు ఓపెనర్లు శుభ్‌మన్ గిల్(84), సాయి సుదర్శన్(39) ఎప్పటిలానే శుభారంభం ఇచ్చారు. పవర్ ప్లేలో రాజస్థాన్ బౌలర్లను చీల్చి చెండాడుతూ స్కోర్ బోర్డును ఉరికించారు. దాంతో, గుజరాత్ పవర్ ప్లేలో వికెట్ కోల్పోకుండా 53 పరుగులు చేసింది.




# రద్దయిన ప్లాంట్లకు దరఖాస్తులా?

## 'పీఎం కుసుమ్' పథకంపై సర్కారు నిర్లక్ష్యం ఫలితంగా 3 వేల మెగావాట్ల ప్లాంట్లు లాస్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

'పీఎం కుసుమ్ పథకం కింద తెలంగాణకు 2024 జూన్‌లో 4 వేల మెగావాట్ల సోలార్ ప్లాంట్లను మంజూరు చేశాం. ఎలాంటి పురోగతి లేకపోవడంతో 6 నెలల తర్వాత దీంట్లో 3,000 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను రద్దుచేశాం. 2025 ఫిబ్రవరిలో ప్రభుత్వ స్థలాల్లో మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటునుకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. పీఎం కుసుమ్ పథకం ప్రత్యేకించి రైతుల కోసమే రూపొందించిన పథకం. నిబంధనల ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో ప్లాంట్లు ఏర్పాటు చేయెద్దు. రైతుల స్థలాల్లోనే ఏర్పాటు చేయాలని తెలంగాణకు సూచిం చాం' అని కేంద్ర ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఇటీవల వ్యాఖ్యానించారు. కానీ రద్దయిన ప్లాంట్ల ఏర్పాటుకు సైతం తెలంగాణ రెడ్‌కో సంస్థ రైతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. ప్లాంట్ల ఏర్పాటునకు సంబంధించి రైతులు, కంపెనీల నుంచి డీడీలను కూడా పొందింది.ఈ వ్యవహారంపై విద్యుత్తురంగ నిపుణులు అభ్యంతరాలు వ్యక్తంచేస్తున్నారు. తొలుత పీఎం కుసుమ్ పథకం కింద రాష్ట్రంలో 4,000 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల మంత్రిత్వశాఖ (మినిస్ట్రీ ఆఫ్ న్యూ రెన్యువబుల్ ఎనర్జీ) 2024 జూన్‌లో అనుమతి ఇచ్చింది.

వీటిని రైతులు తమ సొంత స్థలాల్లోనే ఏర్పాటు చేయాల్సి ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిబంధనలపై నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటులో ఎలాంటి పురోగతి లేకపోవడమే కాకుండా తీవ్ర జాప్యం చేసింది. మొత్తంగా ఏడాది గడిచిపోగా, ఈలోగా కేంద్రం ఇచ్చిన గడువు కూడా ముగిసిపోయింది.రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 3,000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్‌ను కోల్పోవాల్సి వచ్చింది. తాజాగా ఈ ఏడాదికి వెయ్యి మెగావాట్లకే కేంద్రం అనుమతినిచ్చింది. మినిస్ట్రీ ఆఫ్ న్యూ రెన్యువబుల్ ఎనర్జీ పోర్టల్‌లోనూ తెలంగాణ వాటా 1,000 మెగావాట్లే అని చూపుతున్నది. కానీ ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 4,000 మెగావాట్లకు దరఖాస్తులను స్వీకరించింది. రద్దయిన ప్రాజెక్టుకు దరఖాస్తులు ఏంటి? అన్న అభ్యంతరాలు పలువురి నుంచి వ్యక్తమవుతున్నాయి.

### మహిళా ప్లాంట్లు ఏర్పాటుపై నీలినీడలు

పీఎం కుసుమ్ పథకంలో వెయ్యి మెగావాట్లను మహిళా సంఘాలకు ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వ స్థలాలు, ఆలయ స్థలాలను లీజుకు ఇప్పించి ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. కానీ ఇది పీఎం కుసుమ్ నిబంధనలకు విరుద్ధమని కేంద్రం తేల్చింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను కేంద్రం తిరస్కరించింది. దీంతో మహిళా సంఘాలకు కేటాయించిన 1,000 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుపై నీలినీడలు కమ్ముకున్నాయి.ఈ ప్లాంట్ల ఏర్పాటులో కేంద్ర నిబంధనలు ఒకలా, రాష్ట్ర ప్రభుత్వం మరోలా వెళ్తుండటంతో ప్రతిష్ఠంభన నెలకొన్నది. ప్రైవేట్ స్థలాలను లీజుకు తీసుకోవడం సమస్యగా మారింది. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో మహిళా సంఘాలకు నష్టం కలుగుతుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇదే విషయంపై స్పష్టతను కోరేందుకు రెడ్‌కో వీసీ అండ్ ఎండీ అనీలను నమస్తే తెలంగాణ ఫోన్‌లో సంప్రదించగా, ఆమె స్పందించలేదు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## బిజినెస్..

## అక్షయ తృతీయ ఆఫర్లు

### నగల కొనుగోళ్లపై కస్టమర్లకు ఇస్తున్న జ్యువెల్లర్స్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

రికార్డు స్థాయికి బంగారం ధరలు చేరుకోవడంతో ఆభరణాల విక్రయదారుల్లో టెన్షన్ నెలకొన్నది. లక్షకు చేరువలో పుత్తడి కదలాడుతుండటంతో కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి ఆభరణ విక్రయ సంస్థలు అన్ని విధాలుగా ప్రయత్నాలను ప్రారంభించాయి. ఈ నెల 30న అక్షయ తృతీయ ఉండటంతో రిటైల్ దిగ్గజాలు ప్రత్యేక ఆఫర్లను తెరపైకి తీసుకొచ్చాయి. వీటితో తనిష్క్, మలబార్ గోల్డ్, రిలయన్స్, క్యారట్‌లైన్, కల్యాణ్‌జ్యూవెల్లర్స్ వంటి దిగ్గజాలు ఉన్నాయి.

తనిష్క్ ఆఫర్లు ఇవే..

టాటా గ్రూపునకు చెందిన ఆభరణాల విక్రయ సంస్థ తనిష్క్..అక్షయ తృతీయ సందర్భంగా ఆభరణాలపై ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నెల 30 వరకు అందుబాటులో ఉండనున్న ఈ ఆఫర్ కింద గోల్డ్ లేదా డైమండ్ ఆభరణాల తయారీపై చార్జీలను 20 శాతం వరకు తగ్గింపు కల్పిస్తున్నది.

రిలయన్స్ జ్యూవెల్స్..

రిలయన్స్ జ్యూవెల్స్ కూడా ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. బంగా రు ఆభరణాల తయారీపై 25 శాతం వరకు తగ్గింపు కల్పించిన సంస్థ..డైమండ్ జ్యూవెల్లరీపై 30 శాతం తగ్గింపునిచ్చింది. దీంతోపాటు పాత గోల్డ్‌పై 100 శాతం ఎక్స్ఛేంజ్ కూడా అందిస్తున్నది. ఈ ఆఫర్ వచ్చే నెల 5 వరకు అందుబాటులో ఉండనున్నది.

మలబార్ గోల్డ్..

మలబార్ గోల్డ్ కూడా గోల్డ్, డైమండ్ల ఆభరణాల తయారీపై విధించే చార్జీలను 25 శాతం వరకు డిస్కౌంట్‌ను ఇస్తున్నది.

కల్యాణ్ జ్యూవెల్లర్స్..

అక్షయ తృతీయ సందర్భంగా గోల్డ్ జ్యూవెల్లరీ తయారీపై విధించే చార్జీలను 50 శాతం వరకు కోత పెట్టింది. ఇందుకోసం అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొంది.

## ఉగ్రవాదులను ఏరిపారేయాలి...!!

### గ్రామ పంచాయతీ సంఘం ఆద్వర్యంలో కొవ్వత్తుల ర్యాలీ...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఉగ్రవాదులను కేంద్రం ఏరిపారేయాలని... తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘంరాష్ట్ర ప్రచార కార్యదర్శి తేలు కంతి మురళి, రాష్ట్ర ఉపాద్యక్షులు కొమురెల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి కాళ్ల ప్రభాకర్, రాష్ట్ర ఆర్గనైజర్‌గొల్లపల్లి బాబుగౌడ్ లు డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి మండల కేంద్రంలోని బచ్చన్నపేటలో జిపి సంఘం రాష్ట్ర కమిటీఅధ్యక్షులు సాదుల శ్రీకాంత్ పిలుపు మేరకు బచ్చన్నపేట మండల కమిటీ ఆద్వర్యంలో కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పహల్గంలో పర్యాటకులను అతి కిరాతంగా ఉగ్రవాదులు హత మార్చడం హేయమైన చర్య అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కేంద్రం వెంటనే ఉగ్రవాదాన్ని అణిచివేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ముక్క నాగయ్య, ఆల్వాల దయాకర్, సోమయ్య, మహేందర్, దేవయ్య,కిష్టయ్య, ఎల్లమ్మ, మాధురి, బుజ్జి, మహేశ్, నర్సమ్మ, రమేశ్, పరుశరాములు, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పడు ప్రమాణ పత్రాలతో పిటిషన్

## గ్రూప్-1 పిటిషనర్లు 20వేల జరిమానా

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :**

గ్రూప్-1 పై పిటిషన దాఖలు చేసిన పలువురికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అంతేగాకుండా జరిమానా కూడా విధించింది. తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్ దాఖలు చేసిన గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు రూ.20వేల జరిమానా విధించింది. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. టీ-జీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ మూల్యాంకనంలో అవకతవకలు చోటు-చేసుకున్నాయంటూ మొత్తం 19 మంది పిటిషన్ దాఖలు చేశారు. మెమోకు, వెబ్‌సైట్‌లోని మార్కులకు తేడాలున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. రీవాల్యుయేషన్ చేసి మార్కులు పారదర్శకంగా వెల్లడించాలని కోరారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సోమవారం విచారణ చేపట్టారు. పిటిషనర్లు తప్పుడు ప్రమాణ పత్రాలు దాఖలు చేశారని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ప్రాథమిక వివరాలను పరిశీలించిన న్యాయస్థానం.. అభ్యర్థులు తప్పుడు అఫిడవిట్ ఇచ్చారని పేర్కొంది. వాస్తవాలను దాచిపెట్టి కోర్టును తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషనర్లపై చర్యలు తీసుకోవాలని జ్యుడీషియల్ రిజిస్ట్రార్‌ను ఆదేశించింది.

## గిరిజన కళలపై వేసవి శిబిరం ప్రారంభం

### కళలపై అవగాహన పెంచుకోవాలన్న అధికారులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ లో ఉన్న గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థలో గిరిజన కళలపై పాఠశాల విద్యార్థుల కోసం వేసవి శిబిరం ప్రారంభమైంది. మే 7వ తేదీ వరకు కొనసాగనున్న ఈ శిబిరాన్ని గిరిజన గురుకుల సంస్థల కార్యదర్శి సీతాలక్ష్మి ప్రారంభించారు. ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ... ఈ వేసవి కాలంలో ఇంట్లో ఉంటూ సెల్ ఫోన్లు వాడుతూ ఉండడం వల్ల ఆరోగ్యం, మనసు రెండూ చెడిపోతాయని, కాబట్టి హైదరాబాద్ ప్రాంతవాసులకు కూడ అందుబాటులోకి వచ్చిన ఈ గిరిజన కళా వేసవి శిబిరాన్ని అరుదైన అవకాశంగా తీసుకొని గిరిజన కళలు, సంస్కృతిపై అవగాహన, సాధికారత పెంచుకోవాలని హితవు పలికారు. ఇలా తొలిసారి గిరిజన కళలపై హైదరాబాద్ లో వేసవి శిబిరాన్ని ఏర్పాటు- చేస్తున్న గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థను అభినందించారు. కార్యక్రమంలో మరో అతిథిగా పాల్గొన్న గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే గిరిజన కళలను అభివృద్ధిపరుచుకున్నామన్నారు. గిరిజన సహకార సంస్థ జనరల్ మేనేజర్ సీతారామ్ సంస్థ మార్కెట్లోకి తెచ్చిన గిరిజన ఆహారం ప్రత్యేక విలువల గురించి చెప్పి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అందజేశారు. గిరిజన పరిశోధన సంస్థ సంచాలకులు డా. వి. సముజ్వల రానున్న ఎనిమిది రోజులలో విద్యార్థులు ఏయే



కళలను నేర్చుకోనున్నారో వివరించారు. తెలంగాణ గిరిజన సంస్కృతి, కళల ప్రాధాన్యం, వాటిని ఎలా నేర్చుకోవాలో వివరిస్తూ గిరిజన మ్యూజియం క్యురేటర్ డా. ద్యావనపల్లి సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో ఇంజనీర్ హేమలత, ఆర్గనైజర్స్, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

### నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు

### దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు

### ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్



**శ్రీనగర్, అక్షిత ప్రతినిధి :**

ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇం-టె-లిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్‌వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టె-క్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది. భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు- నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది.

# ప్రభుత్వ పథకాలపై ప్రచారం





**మిర్యాలగూడ, ఏప్రిల్ 28 అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ, పథకాలపై ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మే 4న మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సాంస్కృతిక కార్యక్రమాలతో విస్తృత ప్రచారం చేయనున్నట్లు, విజయవంతం చేయాలని మిర్యాలగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాకునూరి బసవయ్య గౌడ్, గుండు నరేందర్, షేక్ జిందా, బి.శంకర్ రెడ్డి, ఆవుల దేవేందర్ రెడ్డి లు తెలిపారు. సోమవారం స్థానిక ఎన్ఎస్పీ అతిథి గృహంలో జరిగిన విలేఖరుల సమావేశంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలోనే అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ, 200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు, పది లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. రెండు లక్షల వరకు రుణమాఫీ 20 వేల కోట్లతో చేసిందని, కొత్త రేషన్ కార్డులో పంపిణీ, పేదలకు సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. స్థలం ఉండి ఇల్లు లేని వారికి ఐదు లక్షల ఆర్థిక సహాయం, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు త్వరలో అందజేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రముఖ గాయని మంగ్లీ ఇతర కళాకారుల ఆధ్వర్యంలో సంస్కృతి కార్యక్రమం నిర్వహించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దండ ప్రభాకర్ రెడ్డి, శంకర్ నాయక్, పోలగాని వెంకటేష్ గౌడ్, మచ్చ వెంకన్న, వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# పహల్గాం దాడి నేపథ్యంలో కాంగ్రెస్ మార్గదర్శకాలు

### పార్టీ లైన్ దాటి మాట్లాడ వద్దని నేతలకు సూచన

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**


పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో విపక్ష కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమవుతోన్నాయి. ఆ నాయకుల వ్యాఖ్యల కారణంగా.. ఆ పార్టీ తీవ్ర విమర్శల ఎదుర్కొవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పందించింది. పార్టీ మార్గదర్శకాలను కట్టుబడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అందుకు భిన్నంగా వ్యాఖ్యలు చేయవద్దంటూ పార్టీ నేతలకు అధిష్టానం స్పష్టంగా సూచించింది. ఈ మేరకు పార్టీ అధిష్టానం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్యతోపాటు- ఆయన కేబినెట్‌లోని మరో మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరి వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. ఆ క్రమంలో ఈ దాడులపై పార్టీ వైఖరిపై సర్వత్ర గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం దిద్దుబాటు- చర్యలకు శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా పార్టీ నిర్ణయానికి కట్టు-బడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అంతేకానీ.. ఎవరి నిర్ణయాలు వారు బాహటంగా చెప్పకూడదని సూచించింది. పహల్గాం దాడి ఘటనపై భవిషత్తులో పార్టీ చేసే ప్రకటనకు నిబద్ధతో కట్టు-బడి ఉండాలని నాయకులను ఆదేశించింది. ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఐదు నుంచి ఆరుగురు తీవ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ ఉగ్రదాడితో దేశం యావత్తు ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఈ నేపథ్యంలో భారత్ పాకిస్థాన్ మధ్య సంబంధాలు క్షీణించాయి. ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి. పాకిస్తాన్‌తో యుద్ధం అవసరం లేదని, దీనికి బదులుగా భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కోరారు. ఈ వాఖ్యలు వివాదానికి దారి తీశాయి. దీంతో ఆయన స్పందించారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆరోపించారు. అనివార్యమైతే..పాకిస్థాన్‌పై భారత్ యుద్ధం చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# అతను నా మాట మాత్రమే వింటాడు!

'కేజీఎఫ్' ఫ్రాంచైజీ చిత్రాలతో యువతలో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది కన్నడ భామ శ్రీనిధి శెట్టి. ఆమె నాని సరసన కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం 'హిట్-3' మే 1న ప్రేక్షకుల ముందుకురానుంది. శైలేష్ కొలను దర్శకుడు. ఈ సందర్భంగా శనివారం శ్రీనిధి శెట్టి పాత్రికేయులతో ముచ్చటించింది. 'హిట్-3'లో తాను మృదుల అనే పాత్రలో కనిపిస్తానని, స్వతంత్ర భావాలున్న యువతిగా తన పాత్ర కథాగమనంలో కీలకంగా ఉంటుందని చెప్పింది. 'సినిమాలో నాని పోషించిన అర్జున్ సర్కార్ క్యారెక్టర్ ఎంత ఇంటెన్స్‌గా ఉంటుందో ట్రైలర్‌లో చూశారు. ఆయన పాత్రకు పూర్తి భిన్నంగా మృదుల కనిపిస్తుంది. అయితే అర్జున్ సర్కార్..మృదుల మాట తప్పితే ఇంకెవరి మాట వినడు. అలా ఎందుకో చేస్తాడో తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే' అని తెలిపింది. ఈ సినిమా కోసం తెలుగులో సొంతంగా డబ్బింగ్ చెప్పానని, అచ్చ తెలుగు అమ్మాయిలా ఎలాంటి ఉచ్చారణ దోషాలు లేకుండా డబ్బింగ్ పర్‌ఫెక్ట్‌గా వచ్చిందని శ్రీనిధి శెట్టి పేర్కొంది. 'కేజీఎఫ్-3' గురించి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ 'ఈ సినిమాలో నేను నటిస్తున్నానా? లేదా? అనే విషయం ఇప్పుడే చెప్పలేను. కొంతకాలం నిరీక్షించాల్సిందే.



# 'హిట్' దర్శకుడితో క్రైమ్ థ్రిల్లర్?

అ

గ్ర హీరో అక్కినేని నాగార్జున ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ', ధనుష్ 'కుబేరా' సినిమాల్లో ప్రత్యేక పాత్రలు చేస్తున్నారు. ఆ సినిమాలు త్వరలో విడుదల కానున్నాయి. 'నా సామిరంగ' తర్వాత సోలో హీరోగా ఆయన నుంచి సినిమా రాలేదు. దాంతో సోలో హీరోగా ఆయన నటించే సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూ స్తున్నారు.నాగ్ కూడా గత కొన్ని నెలలుగా కథలు వినే పనిలోనే ఉన్నారట. చాలామంది దర్శకులు ఆయనకి కథలు వినిపించారట. వారిలో దర్శకుడు శైలేష్ కొలను చెప్పిన కథకు నాగ్ లాక్ అయ్యారని ఫిల్మ్ వర్గాల సమాచారం. బీహార్‌లో జరిగిన ఓ హత్య ఘటన ఆధారంగా శైలేష్ రాసుకున్న క్రైమ్ థ్రిల్లర్ ఇదని తెలుస్తున్నది.ఈ కథ నాగార్జునకు బాగా నచ్చిందట. ఆయన పాత్రను శైలేష్ చాలా శక్తిమంతంగా డిజైన్ చేశారని సమాచారం. ప్రస్తుతం శైలేష్ 'హిట్ 3' ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఈ హడావిడి తగ్గాక నాగ్ సినిమా స్క్రిప్ట్ వర్క్ మొదలుపెడతారని తెలుస్తున్నది.



# అదే నా బలం

తొలి సినిమాకే బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ సరసన చాన్స్ కొట్టేసిన హాట్ బ్యూటీ సయీ మంజ్రేకర్. 'దబంగ్ 3'తో బాలీవుడ్‌కు పరిచయమైన సయీ, 'మేజర్' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. వరుస అవకాశాలు అందుకుంటున్న సయీకి ఇప్పటి వరకు సరైన హిట్ పడలేదు. ప్రముఖ నటుడు మహేష్ మంజ్రేకర్ కూతురైన ఈమె ఇప్పుడు దక్షిణాదిపై దృష్టిపెట్టింది. ఇటీవల 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమాతో మరోసారి తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈ ముంబయి ముద్దుగుమ్మ పంచుకున్న కబుర్లు..మరాఠీ సినిమాలు నా కెరీర్‌కు పునాదిగా పనిచేశాయి. 'ఆప్లా మానూస్' లాంటి సినిమాల్లో నటించడం వల్ల నటనలో మెలకువలు నేర్చుకున్నాను. ఆ అనుభవం ఇతర భాషల్లో నటించడానికి ఉపయోగపడింది. తెలుగు, హిందీ, మరాఠీ ఇలా బహుభాషా చిత్రాల్లో నటించడం వల్ల.. డైలాగ్ డెలివరీలో పర్‌ఫెక్షన్ సాధించగలిగాను. అదే నా బలంగా మారింది.సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాను. నా షూటింగ్ అప్‌డేట్స్, పర్సనల్ మూమెంట్స్ అందులో షేర్ చేస్తుంటాను. అభిమానుల కామెంట్స్‌కు రిట్కప్లై ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. వారి ఆదరణ వల్లే కెరీర్‌లోరాణించగలుగుతున్నా! మరిన్ని విభిన్నమైన పాత్రలతో అందరినీ అలరించాలనే లక్ష్యంతో ఉన్నా!



# పురావస్తు అన్వేషణలో..

'తండేల్' చిత్రంతో వందకోట్ల వసూళ్ల క్లబ్‌లోకి చేరారు హీరో నాగచైతన్య. తాజాగా ఆయన మరో భారీ ప్రాజెక్ట్‌కు సిద్ధమవుతున్నారు. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ పతాకాలపై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మించనున్నారు. శనివారం ఈ సినిమాకు సంబంధించి 'ఎన్‌సీ 24-ది ఎక్స్‌కవేషన్ బిగిన్స్' అంటూ స్పెషల్ వీడియోను విడుదల చేశారు. ఈ సినిమా కోసం నాగచైతన్య సరికొత్తగా మేకోవర్ అయిన వైనాన్ని వీడియోలో చూపించారు. మిథికల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: నీల్ డి కున్హా, సంగీతం: అజనీష్ బి లోక్‌నాథ్, సమర్పణ: బాపినీడు, దర్శకత్వం: కార్తీక్ దండు.





# 1950 నాటి మద్రాస్ కథ

దక్షిణాదిలో విలక్షణ నటుడిగా పేరు పొందారు సముద్రఖని. ప్రతీ పాత్రలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ తనకంటూ ప్రత్యేకమైన మార్క్‌ను క్రియేట్ చేసుకున్నారు. శనివారం ఆయన జన్మదినం. ఈ సందర్భంగా పాన్ ఇండియా పీరియాడిక్ ఫిల్మ్ 'కాంత' నుంచి ఆయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి సెల్వమణి సెల్వరాజ్ దర్శకుడు. 1950 మద్రాస్ నేపథ్యంలో జరిగే ఈ కథ నాటి సామాజిక పరిస్థితులు, సంఘర్షణకు అద్దం పడుతుందని, సముద్రఖని పాత్ర కథాగమనంలో కీలకంగా ఉంటుందని దర్శకుడు తెలిపారు. చిత్రీకరణ పూర్తయిందని, త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: ఝను చంతర్, నిర్మాతలు: రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్, దర్శకత్వం: సెల్వమణి సెల్వరాజ్.

# పెయింటింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన సిఎం రేవంత్









**హైదరాబాద్ , అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ కావూరి హిల్స్ లో చిత్రకారుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మాదాపూర్ ఆర్ట్ గ్యాలరీలో చిత్రకారుడు నవీన్ రెడ్డి గీసిన చిత్రాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. మే 4వ తేదీ వరకు ఈ చిత్ర ప్రదర్శన సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కృష్ణతత్తంపై నవీన్ రెడ్డి వేసిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యూఎస్ కాన్సుల్ జనరల్ జెనిఫర్, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో ధరణి సమస్యలకు చెక్

## నిజాంసాగర్ సదస్సులో జుక్కల్ ఎమ్మెల్యే

**నిజాంసాగర్, అక్షిత ప్రతినిధి :**

):రైతుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తెలిపారు. నిజాంసాగర్ మండల కేంద్రంలో సోమవారం జరిగిన భూభారతి అవగాహన సదస్సుకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఎడ్ల బండిపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ధరణి కంటే భూభారతి రైతులకు ఎంతో ప్రయోజనాన్ని చేకూరుస్తుందని చెప్పారు. ఆనాటి చట్టంలో లొసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డ మాట వాస్తవం అని అన్నారు. దాని వల్ల గత ఎన్నికల్లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని భూ భారతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5 లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తహశీల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటి పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, పిట్లం మార్కెట్ కమిటీ- ఛైర్మన్ మనోజ్ కుమార్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# అధికారం పోయినా అహంకారం తగ్గలేదు

## కెసిఆర్ తీరుపై మండిపడ్డ మంత్రి పొంగులేటి

**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :**

అధికారం కోల్పోయినా కెసిఆర్‌కు ఇంకా అహంకారం తగ్గలేదని, కడుపు నిండా విషం నింపుకొని..మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిప్పులు చెరిగారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా, వర్గల్ మండలం, శాకారం టిజిఆర్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయనతోపాటు- మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన దేవత సోనియా గాంధీకి సాష్టాంగ ప్రణామం చేసిన కెసిఆర్.. కాలం తిరగబడి ప్రజలు బుద్ధి చెప్పడంతో కాంగ్రెస్‌ను విలన్‌గా చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఖజానాను నిండా ముంచిన కెసిఆర్ కనీసం గ్రామస్థాయి సర్పంచులకు కూడా బిల్లు ఇవ్వకపోగా, తప్పును తమపై నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నియంతలా వ్యవహరించిన కెసిఆర్ సొంత పార్టీ ఎంఎల్ఎలను కూడా కలిసేందుకు ఒప్పుకోలేదని వ్యాఖ్యానించారు. ఇపుడు తగుదునమ్మా అంటూ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. రైతులు ఆత్మగౌరవంతో బ్రతికేందుకే తాము భూ భారతి చట్టం తీసుకువచ్చామని, తమ అక్రమాలు బయటపడతాయనే బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారని వ్యాఖ్యానించారు. తాము రైతులకురూ.2 లక్షల రుణమాఫీ చేసినందుకా, మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నందుకా, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నందుకా, పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నందుకా, మీ ఏడుపులు, పెడబొబ్బలు అంటూ కెసిఆర్ ను ప్రశ్నించారు. రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టు-కోగా, గజ్వేల్ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు కేటాయిస్తున్నట్లు- తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మనూ చౌదరి, అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్, ఎంఎల్ఎ నాయిని రాజేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ- అధ్యక్షుడు తుకుంట నర్సారెడ్డి, డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, నాయకుడు భూమ్ రెడ్డి ఎలక్షన్ రెడ్డి, గజ్వేల్, వంటిమామిడి, కొండపాక మార్కెట్ కమిటీ- ఛైర్మన్లు నరేందర్ రెడ్డి, విజయ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌డిఓ చంద్రకళ, తహసిల్దార్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి కష్టాలకు భూభారతితో చెల్లు

## పైసా ఖర్చు లేకుండా రైతులకు సాయం భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి

**భద్రాచలం అక్షిత ప్రతినిధి :**

ఆనాటి ధరణితో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈనాటి భూ భారతితో పరిష్కారం దక్కుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం - 2025లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ గిరిజన ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతరులు తరతరాలుగా అన్నదమ్ములుగా, అక్కాచెల్లెళ్లుగా జీవిస్తుంటే మాయదారి ధరణి వచ్చిన వారు శత్రువులుగా చేసుకునే విధంగా ఆనాటి చట్టంలో లొసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డ మాట వాస్తవం అని అన్నారు. దాని వల్ల గత ఎన్నికల్లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని భూ భారతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5 లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తహశీల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటి పరిష్కరిస్తారని అన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పరిష్కారాలు చూపుతామన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మే రెండవ తేదీ నుండి హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 నాటికి పరిష్కరిస్తామని అన్నారు.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుజాతనగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని అన్నారు. గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం వలన తరతరాలుగా కొన్ని ఇబ్బందులు ఉన్నమాట వాస్తవం అన్నారు. గిరిజన ప్రాంతంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ-ని ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రాబోయే కొద్ది రోజుల్లోనే ఆ కమిటీ- గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యల శాశ్వత పరిష్కారం చూపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్ రాజ్, తెలుపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్‌డిఒ మధు, హౌసింగ్ పిడి శంకర్, మున్సిపల్ కమిషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు. పటిష్ఠమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తయారు చేసిందని, రైతులను ఇబ్బంది పెట్టకుండా సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులదేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి అధికారి కూడా రైతు కుటుంబం నుంచే వచ్చినవారే ఉంటారు. వారి కష్టాలు తెలుసు కాబట్టి వాళ్లను ఇబ్బంది పెట్టకుండా సమస్య పరిష్కరించాలి. ఈ ప్రభుత్వం 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టు-కుంది. తొలి విడతలో అత్యంత పేదవారికి ప్రాధాన్యత ఇస్తున్నాం. విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు.

# జీవీఎంసీ మేయర్‌గా పీలా ఏకగ్రీవం

## ఎన్నికను బహిష్కరించిన వైసిపి

**విశాఖపట్టణం, అక్షిత ప్రతినిధి :**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీ మేయర్‌గా టీడీపీకి చెందిన పీలా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. శ్రీనివాసరావు పేరును జనసేన ప్రతిపాదించగా.. బీజేపీ బలపరిచింది.. పీలా అభ్యర్థిత్వాన్ని ముక్తకంఠంతో ఆమోదించింది కౌన్సిల్.. ఇక, మేయర్ ఎన్నికలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బహిష్కరించింది.. నూతన మేయర్ పీలా శ్రీనివాసరావుతో ప్రమాణం చేయించారు విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్.. దీంతో, ఏపీలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీపై జెండా ఎగరేయాలన్న టీ-డీపీ కల ఎట్టకేలకు నెరవేరింది. ఏడాది కాలపరిమితి కోసం జరుగుతున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం సాధించారు.. మేయర్ అభ్యర్థిగా ఎ÷-లోర్ లీడర్ పీలా శ్రీనివాస్ పేరును టీ-డీపీ అధిష్టానం ఖరారు చేసింది. పార్టీ బీఫార్మ్ ను పీలాకు అందజేశారు నగర పార్టీ అధ్యక్షుడు గండిబాబ్జీ. ఈ రోజు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరిగింది.. 98 వార్డులతో వున్న మహా విశాఖ నగర పాలక పీఠం దక్కించుకోవడం రాజకీయ పార్టీలు కీలకంగా భావిస్తాయి. 8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి వున్న స్టీల్??? సిటీ- పై పట్టు- సాధించాలంటే మేయర్ పీఠం కీలకం. తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచి విశాఖ కంచుకోటే అయినప్పటికీ స్థానిక సంస్థలపై ఆజిమాయిషీ చేసే ఛాన్స్ లభించలేదు. 2011లో జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 58 వార్డులు గెలుచుకుని మేయర్ పీఠం దక్కించుకుంది. నలుగురు ఎమ్మెల్యేల బలం వుండి కూడా టీ-డీపీ 28 స్థానాలకు పరిమితం అయింది. ఇక, రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత లోకల్ బాడీస్ నాయకత్వం మార్పు అనివార్యం అయింది. ఆ జాబితాలో జీవీఎంసీ చేరగా అనూహ్యమైన రాజకీయ పరిణామాలు, క్యాంప్ రాజకీయాలు జరిగాయి. వైఎస్సార్సీపీ, కూటమి పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించడంతో హై-టె-న్షన్ వాతావరణం నెలకొంది. మ్యాజిక్ ఫిగర్ 74 కోసం ఆఖరి నిముషం వరకు ఊగి సలాట కొనసాగడంతో ఫలితం తీవ్ర ఉత్కంఠకు గురిచేసింది. మాజీమంత్రి అవంతి శ్రీనివాస్ కుమార్తె, 6వ వార్డు కార్పోరేటర్ లక్ష్మీ ప్రియాంక ఓటు-తో కూటమి గ-÷-టటె-క్కింది. అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో నాలుగేళ్ల గ్రేటర్ విశాఖ మేయర్ గా పనిచేసిన గొలగాని హరివెంకటకుమారి పదవిని కోల్పోయారు. ఇక, డిప్యూటీ- మేయర్ జియ్యాన్ని శ్రీధర్ పైన నో కాన్ఫిడెన్స్ మోషన్ సక్సెస్ చేసింది కూటమి. దీంతో మేయర్, డీప్యూటీ- మేయర్ స్థానాలు ఖాళీ అయ్యాయి. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ముందుగా మేయర్ ఎలక్షన్ జరుగుతుంది. మొదటి నుంచి ప్రచారంలో వున్న పీలాశ్రీనివాస్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. ఉత్త రాంధ్ర పర్యటనలో ముఖ్యమంత్రి దగ్గరకు పీలాను తీసుకు వెళ్లిన ఎమ్మెల్యేలు ఆయన అభ్యర్థిత్వానికి ఆమోదం లభింపజేసుకున్నారు. ఈ రోజు పీలా శ్రీనివాసరావును ఏకగ్రీవంగా మేయర్‌గా ఎన్నుకున్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073



www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 29 ఏప్రిల్ 2025 — పేజీలు : 8


### అభివృద్ధి పనులకు సహకరించాలి



వార్త 8లో

# వైటిపిఎస్‌లో అగ్నిప్రమాదం

- ట్రయల్ రన్ సమయంలో యూనిట్-1 బాయిలర్ వద్ద ఆయిల్ లీకేజ
- ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్
- పాక్షిక నష్టం, సిబ్బంది క్షేమం



వార్త 2లో



### మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

వార్త 8లో



### భూ భారతి చట్టం రైతులందరికీ వరం

వార్త 8లో

### ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం వి వెంకటాయపాలెం లో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు తండ్రి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. హనుమంతరావు కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# మృతులకు నివాళులు



వార్త 2లో




### ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుంది

వార్త 8లో

# వైటిపిఎస్‌లో అగ్నిప్రమాదం



### ట్రయల్ రన్ సమయంలోయూనిట్-1బాయిలర్ వద్ద ఆయిల్ లీకేజి

### ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

### పాక్షిక నష్టం, సిబ్బంది క్షేమం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 28 అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్టులోని యూనిట్ -1లో సోమవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. బాయిలర్ నుండి ఆయిల్ లీకేజీ అయ్యి మంటలు చెలరేగటంతో యూనిట్ వన్ పాక్షికంగా దెబ్బతిన్నది. వచ్చే నెలలో యూనిట్ వన్ ను ప్రారంభించి గ్రిడ్ కు అనుసంధానం చేయ నుండగా అందుకుగాను అధికారులు ముందస్తు ట్రయల్ రన్ నిర్వహిస్తు న్నారు. గత రెండు రోజులుగా జరుగుతున్న ఈ ప్రక్రియలో సోమవారం తెల్లవారుజామున బాయిలర్ గ్యాస్ కిట్ వద్ద వత్తిడి ఎక్కువయ్యి ఆయిల్ లీక్ కావటంతో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఒక్కసారిగా అగ్నికీలలు ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. ప్రమాదాన్ని గుర్తించిన అధికారులు సిబ్బంది ని అప్రమత్తం చేశారు. వెంటనే ఫైర్ ఇంజన్లు పిలిపించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఇతర విభాగాలలో ఉన్న సిబ్బంది కూడా సహకారం అందించడంతో పెద్దగా ఆస్తి నష్టం,ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండానే మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ట్రయల్ రన్ చేసే సమయంలో ఇలాంటి ప్రమాదాలు సహజమే అని అధికార వర్గాలు వెల్లడిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం, పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరగకపో వడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. జరిగిన ప్రమాదం ద్వారా లోపాలను గుర్తించి, వాటిని వీలైనంత తొందరలో సరిచేసి తిరిగి ట్రయల్ రన్ నిర్వహించ నున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. స్టేషన్ లో అగ్గిప్రమాద ఘటనపై వెంటనే స్పందించిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ అర్ ) హుటాహుటిన ప్లాంటును పరిశీలించి ప్రమాదం జరిగిన తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఆయనకు ప్రమాదం జరిగిన తీరును వివరించారు.



ప్లాంట్ లో మొత్తం ఐదు బాయిలర్ ఉండగా వాటిలో మూడు బాయిలర్లు రన్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. బాయిలర్ వన్ వద్ద ఈ స్వల్ప ఘటన మినహా మిగిలిన యూనిట్లలో ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ త్వరితగతిన ప్రమాదానికి గురైన బాయిలర్ గ్యాస్ కట్టు రిపేరు చేయాలని, ప్రమాదంలో ధ్వంసమైన సామాగ్రిని తిరిగి ఏర్పాటు చేయాలని ప్లాంట్ అధికారులను ఎమ్మెల్యే కోరారు. దానికి స్పందిస్తూ మరమ్మత్తులు పూర్తిచేసి 24 గంటల్లోపు రన్నింగ్ లోకి తీసుకొస్తామని అధికారులు వెల్లడించారు. జరిగింది చిన్న ప్రమాదమని, ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే బిఎల్ఆర్ తెలిపారు.



# మృతులకు నివాళులు

**మిర్యాలగూడ ఏప్రిల్ 28 అక్షిత ప్రతినిధి :**

కాశ్మీర్ పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడికి నిరసనగా, మృతులకు నివాళులర్పించిన జనయేత్రి ఫౌండేషన్టెర్రరిస్టుల దాడిలో మరణించిన భారతీయులకు నివాళులు అర్పిస్తూ నిరసన కార్యక్రమాన్ని మిర్యాలగూడలో ఉదయం 6 గంటలకు చైతన్యనగర్ లోని చౌదరి ఫంక్షన్ హాల్ లో సోమవారం జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పతంజలి నిత్య యోగా సభ్యులు కూడా భాగస్వామ్యం అయ్యారు. జాతీయ జెండాలు చేతబూని, భారత్ మాతకి జై అనే నినాదంతో క్యాండిల్స్ తో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్, ఫౌండర్ సామాజిక కార్యకర్త డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ టూరిస్టులపై దాడి పిరికిపందల చర్య అని దమ్ముంటే పాకిస్తాన్ టెర్రరిస్టులు భారత్ తో ప్రత్యక్ష యుద్ధం చేయాలని, అమాయకుల ప్రాణాలు తీయడం అల్లాకు ఇష్టముండదని అలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని పవిత్ర గ్రంథం చెబుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయులైన రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న జనయేత్రీ సైనికులు భారత ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికి అయినా సపోర్ట్ చేస్తామని,అవసరమైతే పాకిస్తాన్తో యుద్ధానికి అయినా వెనకాడమని, ప్రాణ త్యాగాల కైనా వెనకాడ బోమన్నారు. భారతమాత బిడ్డలు హిందూ, ముస్లిం సోదరులు జనేయత్రి సభ్యులు దేశం కోసం, మట్టి కోసమే ప్రాణాలర్పిస్తామని, మతాల కోసం కులాల కోసం కాదని భారత్ మాతాకీ జై అని నినదించారు. కార్యక్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు అహ్మద్, జిల్లా సెక్రెటరీ తాజ్ బాబా, జనయేత్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యులు అమీర్అలీ, హుస్సేన్, ప్రవీణ్, శ్రీనివాస్,యాదగిరి, మన్సూర్అలీ, పోగుల సందీప్, షాహీర్, జాకీర్, కొత్తపల్లి సైదులు, నాగేందర్, సుజాత, జ్యోతి, రమ, అలివేలు, కుమారి, బిబి.వరలక్ష్మి, మదీహ, పద్మ,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.బి. వరలక్ష్మి, మదీహ, ఆ పద్మ, అఖిల్ పాల్గొన్నారు.

# కుక్కల బెడద నివారించాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 28 అక్షిత ప్రతినిధి :**

కుక్కల బెడదను నివారించాలని మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం వాసులు సోమవారం మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ కు వినతిపత్రంలో ఫిర్యాదు జేశారు. పట్టణంలోని 28, 43 వార్డుల పరిధిలోని సీతారాంపురంలో వీధి కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయని, నిత్యం జనాలు తిరుగుతున్న సమయంలో కుక్కలు సంచరిస్తూ జనాలపై దాడులకు పాల్పడుతున్నాయని వాడల వాసులు ఆరోపించారు. ముఖ్యంగా రాత్రి వేళలో ఆయా ప్రధాన కూడలలో కుక్కలు ఉండడం వల్ల అటుగా వచ్చి వెళ్లే మహిళలు, చిన్నారులు, వృద్ధులపై ఎగబడి కాటు వేసి గాయపర్చుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం స్కూళ్లకు సెలవులు ఉండటం వల్ల చిన్న పిల్లలు వాడలో ఆడుకునే సమయంలో కుక్కలు దాడులు చేసి పిల్లలను గాయపరుస్తున్నాయని పేర్కొన్నారు. వీధి కుక్కలప వలన ఆయా ప్రాంతాల ప్రజలు బయటికి వచ్చేందుకు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటి వలన రేబిఎస్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదని చెప్పారు. కుక్కలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని వెంటనే నిర్మూలించాలని ఫిర్యాదులో కోరారు. కార్యక్రమంలో ఆయా ప్రాంతవాసులు, నాయకులు మాక్దుం పాషా, ఖాదర్, ఆయూబ్, మర్కజ్ పాషా, షకీల్, షఫీ, యూనిస్, మొయిజ్, సాదిక్, నయీమ్, అలీ పాల్గొన్నారు.



# కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న నరమేధాన్ని ఆపాలి

## సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ వామపక్ష పార్టీలతో కలిసి నిరసన.

**సూర్యాపేట అక్షిత ప్రతినిధి**



ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతులకోటేశ్వరరావు, ,సిపిఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు సిపిఐ జిల్లా నాయకులు దంతాల రాంబాబు, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎల్. భద్రయ్య టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముప్పాని కృష్ణారెడ్డి, డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి. లింగయ్య, ప్రజా ఫ్రంట్ నాయకులు కోటయ్య, కరీం లుపాల్గొని మాట్లాడుతూ తెలంగాణా-చత్తీస్ఘడ్ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకునిభయానకవాతావరణంలోమగ్గిపోతున్నారనీ, ఇప్పటికీ హెలికాప్టర్స్, ఇజ్రాయిల్ నుంచి కొనుగోలు చేసిన డ్రోన్ ల ద్వారా దాదాపు 20 వేల మంది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేసి ప్రతిరోజు ఎన్కౌంటర్స్ జరుగుతున్నాయనీ, 3 రోజులుగా పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల పేరుతో 80 మందికి పైగా మావోయిస్టులు, ఆదివాసీలు హతమైనట్లు ప్రసార,ప్రచార మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయనీ, ఈ అడవులన్నీ బాంబుల మోతలతోతల్లడిల్లుతున్నాయనీ, కర్రెగుట్ట పై ప్రాంతంలో ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న రెండు బేస్ క్యాంపుల నుండి ఇటు తెలంగాణ, అటు చత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లోని అడవి ప్రాంతాల్లో ముఖ్యంగా ఆదివాసులను వందలాదిగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారనీ, అమాయకులైన వీరిని కాల్చి చంపి మావోయిస్టులుగా చిత్రించే ప్రమాదం ఉన్నదనీ, కర్రెగుట్ట ప్రాంతం నుండి అన్ని రకాల సాయుధ పోలీస్ బలగాలనివెంటనేఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులని వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగార్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ ప్రాంత మంత్రి సీతక్క కూడా స్పందించి ములుగు, చర్ల ప్రాంతాల్లో ఉన్న బలగాలను వెనక్కి పంపే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దండ వెంకటరెడ్డి, దళిత బహుజన సంఘం నాయకులు వెంకట్ యాదవ్, టి పి టి ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు రాచూరి ప్రతాప్, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఏర్పుల వెంకన్న, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కుమార్,ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేషోజు మధు, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, అరుణోదయ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె వెంకన్న,పివైఎల్ రాష్ట్ర కోశాధికారి బండి రవి, పి వై ఎల్ జిల్లా నాయకులు దండి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ

**-తహశీల్దార్లు వెంకటేశ్వర్లు తఫజ్జుల్ హుస్సేన్**

**-భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**

**-నేలకొండపల్లి మండలం అనాసాగరం, మంద్రాజుపల్లి, చందాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహశీల్దార్లు.**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు వెంకటేశ్వర్లు తఫజ్జుల్ హుస్సేన్ లు అన్నారు. ఆదివారం నేలకొండపల్లి మండలం అనాసాగరం మంద్రాజుపల్లి చందాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు రిజిస్ట్రేషన్ ముటేషన్ నిషేధిత భూములు ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వ భూదాన్ అసైన్డ్ ఎండోమెంట్ వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అనాసాగరం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 86 మంద్రాజుపల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 42 దరఖాస్తులు, చందాపురం గ్రామ రెవెన్యూ సదస్సులో 24 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఆర్ఐలు రవి మధు అధికారు పాల్గొన్నారు.



# దారిదోపిడీ ముఠా అరెస్ట్..

## ఆరుగురు నిందితులు అరెస్ట్ పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులు..

## వివరాలు వెల్లడించిన డిటెక్టీవ్ ఇన్స్పెక్టర్ సతీష్..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దారి కాచి ఓ వ్యక్తి దగ్గర బలవంతంగా 5 లక్షల 25 వేల రూపాయలు దోచుకున్న సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది,దుండిగల్ క్రైం ఇన్స్పెక్టర్ బి.సతీష్ తెలిపిన వివరాల ప్రకారం తరుణ్,వినోద్ కుమార్ కొంపల్లి లోని అపర్ణ సానిటరీలో పక్క పక్కనే ఉండే వారు 5 సంవచ్చరాల క్రితం వ్యాపార సంస్థను స్థాపంచి అందులో 50 లక్షల తరుణ్ పెట్టుబడి పెట్టినట్టు సమాచారం,వ్యాపారం నుండి తప్పుకున్న వినోద్ కుమార్ న్యూజిల్యాండ్ వెళ్లి బిట్ కాయిన్ వ్యాపారంలో బాగా సంపాదించి తిరిగి ఇండియాకు వచ్చినట్లు సమాచారం ఈ నేపథ్యంలో అతని దగ్గర నుండి డబ్బులు గుంజాలని తరుణ్ గ్యాంగ్ పథకం వేసింది ఇందులో భాగంగా హైదరాబాద్ కి చెందిన సాయి కృష్ణ,సంగారెడ్డి కి చెందిన సందీప్,సంగారెడ్డి కి చెందిన మందీప్, హైదరాబాద్ కి చెందిన వివేక్ రాజ్ సింగ్, సంగారెడ్డి కి చెందిన ఎన్. దేవేందర్,సంగారెడ్డి కి చెందిన సుమంత్ మరో వ్యక్తితో పథకం వేసాడు,పథకం లో భాగంగా అతను ఎక్కడ ఎక్కడ తిరుగుతున్నాడు అంటూ రెక్కీ నిర్వహించారు,ప్రగతి నగర్ లో ఉంటున్న వినోద్ కుమార్ ఈ నెల 23న కొంపల్లి లోని సానిటరీ కి వెల్లుతున్నాడన్న సమాచారంతో సందీప్ మందీప్,వివేక్,దేవేందర్ మనోజ్ తదితరులు వెంబడించారు,కొంపల్లి కి వెళ్లిన అతను తిరిగి అతని కారులో ప్రగతి నగర్ కు వస్తుండగా బౌరంపేట స్నేక్ పార్క్ దగ్గరకు రాగానే నిందితులు వినోద్ కుమార్ కారును అడ్డగించి టీఎస్09ఎఫ్ క్యూ 4567 కారు తో ఢీకొట్టారు,డమ్మీ పిస్టల్ తో బెదిరించిన నిందితులు అతనిని కారులో ఫారెస్ట్ ఏరియాకు తీసుకెళ్లి బెదిరించి అతని అకౌంట్ నుండి బలవంతంగా వేరే వ్యక్తి అకౌంట్ కు 5 లక్షల 25 వేలు ట్రాన్స్ఫర్ చేయించుకున్నట్లు పోలీస్ లు తెలిపారు,ఆ మొత్తాన్ని సందీప్, మందీప్,దేవేందర్,మనోజ్ లు సమానంగా పంచుకున్నట్లు పోలీస్ విచారణలో వెల్లడయింది,బాధితుడు ఈ నెల 24న జే ఎన్ టి యు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు విచారణ చేపట్టారు,ఈ నెల 28న ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీస్ లు తమదైన శైలిలో విచారించగా నేరం చేసినట్లు అంగీకరించారు,

### నిందితులు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

బాధితుడి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న జె ఎన్ టి యు పోలీస్ లు విచారణ నిమిత్తం దుండిగల్ క్రైం పోలీస్ లకు బదిలీ చేశారు,విశ్వసనీయ సమాచారంతో ఈ నెల 28న నిందితులను అరెస్ట్ చేసిన పోలీస్ లు వారి వద్ద నుండి 5 లక్షల



25 వేల నగదు,డూప్లికేట్ రివాల్వర్,ఓ కత్తి.ఫోర్డ్ కార్,7 సెల్ ఫోన్లను స్వాధీనం చేరుకొని నిందితులపై క్రైం నంబర్ 433/2025,అండర్ సెక్షన్ 309(4),319(2),140(3) బి ఎన్ ఎస్ సెక్షన్ 25(1బి),ఆర్మ్స్ యాక్ట్ కింద నమోదు చేసి ఆరు గురు నిందితులను రిమాండ్ కు తరలించారు మరో ఇద్దరు నిందితులు తరుణ్,మనోజ్ పరారీలో ఉన్నట్లు పోలీస్ లు తెలిపారు...

# కొడంగల్ నియోజకవర్గ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఎన్నిక

## ముదిరాజులను డి నుండి ఏ లో చేర్చాలి

## కన్వీనర్ గా బి. వెంకటయ్య

**కొడంగల్,అక్షిత ప్రతినిధి:**



కొడంగల్ నియోజకవర్గ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గా బి. వెంకటయ్య ఎన్నికయ్యారు, శనివారం దౌల్తాబాద్ లోని చెన్నకేశవ ఫంక్షన్ హాల్ లో ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, కమిటీ సభ్యులుగా హస్నాబాద్ గ్రామానికి చెందిన బి. శ్రీనివాస్ ఆనంద్, దౌల్తాబాద్ కు చెందిన తోక ఆశప్ప, మాటూరుకు చెందిన హనుమంత్, నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వి.గోపాల్, మద్దూర్ కు చెందిన మాజీ ఎంపీటీసీ నారాయణ, పల్లెర్ల గ్రామానికి చెందిన నెల్లి రాములు,తుంకి మెట్లకు చెందిన తిరుపతయ్య, బోంరాస్ పేట్ కు చెందిన జయ కృష్ణ, కోస్గి గ్రామానికి చెందిన తుడుం శ్రీనివాస్, ముసిరీఫా గ్రామానికి చెందిన సాయి, లగ చర్ల గ్రామానికి చెందిన అంజయ్య, సిరిమణి వెంకటయ్య, బోనేడు గ్రామానికి చెందిన కావలి సాయిలు, నిడిచింత గ్రామానికి చెందిన శివకుమార్, వీరారం తిరుపతి, గుండాల గ్రామానికి చెందిన కృష్ణయ్య, హనుమాన్ పల్లి గ్రామానికి చెందిన పద్మ, కొడంగల్ కు చెందిన తలారి శేఖర్, తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కుంద్రు నరసింహులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా కన్వీనర్ గా ఎన్నికైన బి. వెంకటయ్య మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గ జాయింట్ యాక్షన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు, ముదిరాజుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు, ముదిరాజ్ కన్వీనర్ గా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు, నాపై నమ్మకంతో ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామన్నారు. బీసీ డీ నుండి బీసీ ఏ లో ముదిరాజులు కలపాలని అన్నారు, మే నెలలో కొడంగల్ లో పెద్ద ఎత్తున ముదిరాజుల సభ నిర్వహిస్తామని తెలిపారు.

# దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ డే ను ఏర్పాటు చేయాలి

## వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి జహీర్ బాబా

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**



దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ డే ను ఏర్పాటు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి జహీర్ బాబా అన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే లో అదనపు కలెక్టర్ పి. రాంబాబు కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే లో దివ్యాంగులకు తగిన ప్రాధాన్యత లభించడం లేదని ఆయన తెలిపారు. అందుకుగాను మన రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో దివ్యాంగులకు ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే ను ఏర్పాటు చేశారు. మన జిల్లాలో కూడా ఏదో ఒక రోజు దివ్యాంగులకు గ్రీవెన్స్ డే ను ఏర్పాటు చేయాలని ఆ గ్రీవెన్స్ డే వచ్చే దివ్యాంగులకు మధ్యాహ్నంభోజన వసతి కల్పించడంతోపాటు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో త్వరలో నిర్వహించబోయే యు డి ఐ డి క్యాంపులలో కనీసం మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రాజీవ్ యువ వికాసం ,ఇందిరమ్మ ఇల్లు ఒప్పందం ప్రాతిపదికన ఉద్యోగాలలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని కొత్తగా దివ్యాంగుల పెన్షన్లు మంజూరు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె నాయుమ్, జయ కృష్ణ, సాగర్ ,లింగయ్య, ప్రభు, వీరారెడ్డి ,అర్షియా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రుద్ర సహిత శత చండీయాగ మహోత్సవ వేడుకలు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని శ్రీ భవాని రుద్రేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మూడవరోజు శ్రీ రుద్ర సహిత శత చండీ యాగ మహోత్సవ కార్యక్రమాన్ని భైరవభట్ల చక్రధర్, నాగిళ్ల హరికృష్ణ సారాధ్యంలో ప్రారంభించగా ఈ చండియాగా మహోత్సవంలో కొడకండ్ల రాధాకృష్ణశర్మ, భైరవభట్ల మృత్యుంజయ శర్మ, నాగిళ్ల రామకృష్ణ తో పాటు తెలంగాణ నలుమూలల వేద పండితుల ఆధ్వర్యంలో సువాసన, చండీ, అవాసన, పారాయణాలు, రుద్రాభిషేకాలతో అమ్మవారికి ఘనంగా శత చండీయాగం హెూమాలను నిర్వహించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న తీర్థ ప్రసాదాలను స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో తోకల ఉమారాణి, వి ఏకానందం, యాదయ్య సార్, కూస కిష్టయ్య, వి శ్రీకాంత్ రెడ్డి, ఆగయ్య సేటు, అవ్వల్ శ్రీను, ఎస్ వెంకటేష్ యాదవ్, అందే నాని, దేవదాస్ మరియు గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను జయప్రదం చేయండి

## కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు




**తిరుమలగిరి/తుంగతుర్తి, అక్షిత ప్రతినిధి:-**

ప్రపంచ కార్మిక దినోత్సవం గా జరుపుకునే మేడేను వాడవాడలా ఉత్సాహపూరితమైన వాతావరణంలో జరపాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు ఈరోజు తుంగతుర్తి మండలం లోని విఎన్ భవనంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు నాడు పని దినాలను తగ్గించాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ప్రమాద బీమా ఇతర భద్రతలను కల్పించాలని కోరుతూ కార్మికులు చేసిన సమ్మెకు ప్రతిఫలంగా పెట్టుబడిదారులు జరిపిన కాల్పుల్లో అనేకమంది కార్మికులు మృతి చెందారని వారి రక్తం లో నుంచి పుట్టిన జెండా ఎర్రజెండా కార్మికులకు అండగా ఉంటూ ఉద్యమానికి చేయూతనందించే దినంగా మే డే ను ప్రతి వాడలో ప్రతి గ్రామంలో కార్మిక సోదరులు జరపాలని ఆయన అన్నారు మనదేశంలో పాలకులు ఎక్కువ శాతం మంది ఉన్న కార్మిక కర్షక వర్గాల శ్రేయస్సు కోసం కాకుండా కొంతమంది పెట్టుబడిదారుల కొమ్ము కాస్తూ కార్మిక చట్టాలను తీసేసి నాలుగు కోడులు చేశారని దీనివల్ల కార్మిక దానికి తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడి సాధించుకున్న చట్టాల కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండాలని ఆ ధైర్యాన్నిచ్చే మేడేను జెండా పండుగగా ప్రతి కార్మికుడు జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాసు, నాగారం మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి, మండల కమిటీ సభ్యులు గడ్డం ఎల్లయ్య, జాజిగాల ముత్తయ్య, బోనాల వెంకన్న, సోమయ్య ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జెసిబి తో కాలువను చదును చేసిన అధికారులు

**తిరుమలగిరి, రక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఎస్సీ కాలనీ నుండి వెళ్లే చెరువు తూము కాలువను సోమవారం నాడు ఆ గ్రామ కార్యదర్శి యాకోబు రెడ్డి అధ్వర్యంలో చదును చేసి మట్టి తీశారు గత కొన్ని రోజులుగా ఇదే కాలువలో మట్టి పూడుకుపోయి వర్షాకాలం సమీపిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు చెరువు నుండి వచ్చే నీరు ఇళ్ళ లోకి వచ్చే అవకాశం ఉన్నందున గ్రామ ప్రజల ఫిర్యాదు మేరకు స్పందించిన కార్యదర్శి యాకోబ్ రెడ్డి వెంటనే జెసిబి తో కాలువను శుభ్రం చేశారు మట్టిని తీసి చదును చేయడంతో నీరు పోవడానికి వీలుగా ఉంటుందని కార్యదర్శి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు.



# పెహల్గాం జరిగిన ఉగ్ర దాడుల పట్ల నిరసన

**మియాపూర్ అక్షిత ప్రతినిధి..**



తెలంగాణ బేడ బుడగ జంగం జన సంఘం ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లో పేహల్గమ్ లో పాకిస్తాన్ ఉగ్రవాదులైన మతోన్మాదులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి జమ్మూ కాశ్మీర్ అందాలని చూడడానికి వచ్చిన టూరిస్టులైన 27 మంది నీ అతి దారుణంగా కాల్చి చంపిన ఘటనలో ముందుగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఘన నివాళు లు అర్పించారు భారతీయులని మీరు హిందువా ముస్లిం వా అని ఆరా తీసి మరి తెలుసుకోని హిందువు అని తెలుసుకొని అతి దారుణంగా కాల్చి చంపిన తీరు గర్హనీయం ఈ భారతదేశంలో అన్ని మతాలు అన్ని కులాలు ఐకమత్యంతో ఉంటూ అభివృద్ధి బాటలో నడుస్తున్న క్రమంలో ఈ యొక్క పాకిస్తాన్ ఉగ్రవాదులు ఓర్వక ఇలాంటి మత కల్లోలాలు సృష్టించి భారతదేశాన్ని విభజించి ఆర్థికంగా దెబ్బతీయాలని చూస్తున్న ఇటువంటి ఉగ్రవాదుల్ని భారత ప్రభుత్వం వెంటనే ఇలాంటి ఘటన తిప్పి కొట్టాలని పాకిస్తాన్ కి బుద్ధి చెప్పాలని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర జిల్లా సెక్రెటరీ ప్రతి భాషా శివ బేడ బుడగ జంగం జన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పరి జంగయ్య లు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# గోడౌన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా పెద్దతండా గోడౌన్ లను ముత్తగూడెం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆకస్మికంగా తనకి చేశారు. గోడౌన్ మిల్లర్లు అప్పగిస్తున్న సన్న బియ్యాన్ని నిల్వ చేస్తున్నారు. ఈ సన్న బియ్యాం రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లును వారు క్షుణ్ణంగా పరీశీలించారు. ఎగుమతులు దిగుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గోడౌన్ లో ఉన్న స్టాప్ రిజిష్టర్ ను తనిఖీ చేశారు. రిజిష్టర్ లోని నిల్వలకు భౌతిక నిల్వలకు ప్రతి రోజు లెక్కలు సరి చూసుకోవాలని సూచించారు. గోడౌన్ పరిసరాలను తిలకించి పలు సూచనలు చేశారు.

# ఫుట్ పాటు పై అక్రమదుకాణాలు పట్టించుకోని అధికారులు





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి కాలనీలోని 100 ఫీట్ల రోడ్డులో వ్యాపారస్తులు రోడ్ల మీద ఫుట్పాత్‌లపై అక్రమంగా వ్యాపారాలు చేయడం వల్ల కాలనీ వాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారురోడ్డును ఆక్రమించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు, ఇతర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వ్యాపారస్తులు రోడ్ల పక్కన అక్రమంగా ఫుట్ పాత్ కబ్జా చేయడం,ట్రాఫిక్ జాం క్రియేట్ చేయడం, ధూళి, ధూమంతో గాలి కాలుష్యం వంటి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు, వాహనదారులు అంటున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఫుట్ పాత్ లపై అక్రమ వ్యాపారాలను తొలగించి ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

## సీఐ చరమంద రాజు



**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

హుజూర్ నగర్ సీఐ జి చరమంద రాజు ప్రజా పోలీస్ భరోసా లో భాంగంగా సోమవారం నాడు గ్రామ పోలీస్ అధికారుల ద్వారా 5 మండలాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్స్ లను పిలిపించి,రాబోయే గ్రామ పంచాయతీ,మున్సిపాలిటీ,జిల్లా పరిషత్ ఎన్నికలలో ఎలాంటి నేరాలు చేయకుండా మంచి ప్రవర్తనతో మెలగాలని గ్రామమలలో,పట్టణానలలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించరాదని ఈ సంధర్భంగా సీఐ వారికి కౌన్సిలింగ్ ఇచ్చినారు. ఇట్టి కార్యక్రమంలో హుజూర్ నగర్ ఎస్సై జి.ముత్తయ్య,పాలకవీడు ఎస్సై లక్ష్మినారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి కొమ్మూరికి రుణపడి ఉంటాం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

ఇండ్ల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న తమకు జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన కొమ్మూరి కి జీవితాంతం రుణపడి ఉంటామని మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం లబ్ధిదారులు విలేకరులతో మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తమకు ఇండ్లు మంజూరు చేయకుండా నిరుపేదలను మోసం చేసిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈప్రాంత ముద్దుబిడ్డ, పేదల పక్షపాతి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నిరుపేదలైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నీడలేని వారికి గూడును కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీకి మరియు కొమ్మూరి ప్రతాపరెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.



# భూ భారతితో నిర్దిష్ట గడువు లోపు భూ సమస్యల పరిష్కారం...!

### పక్కాగా రికార్డుల నిర్వహణ...!!

### పారదర్శకంగా భూముల వివరాలు...!!!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**







జనగామ జిల్లా దేవరొప్పుల మండలంలోని ఎం ఎన్ ఆర్ గార్డెన్ లో... భూ భారతి చట్టం మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సదస్సు కి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై...రైతుల సందేహాలను, సమస్య ల గురించి మాట్లాడి నివృత్తి చేసారు అనంతరం భూమి భారతి చట్టం గురించి కలెక్టర్ వివరిస్తూ.....ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు. ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ద్వారా రైతులు సెక్షన్ 4 ప్రకారం భూ రికార్డులను సవరణ చేసుకునే అవకాశం కల్పించారని సూచించారు. భూ విస్తీర్ణంలో మార్పులు, రికార్డులలో నమోదు కాని విస్తీర్ణాన్ని నమోదు చేయడం వంటి వాటిని తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలలో పరిశీలన జరిపి చేసేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా అధికారాలు కల్పించిందని తెలిపారు. ఫలితంగా రైతులు తమ భూముల రికార్డులకు సంబంధించిన పొరపాట్లను స్థానికంగానే సరి చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారని, మే మొదటి వారంలో అన్ని జిల్లాలలో మొదటగా ఒక్కో మండలంలో, అనంతరం మే లో అన్ని రెవెన్యూ గ్రామాలలో , భూ సమస్యలపై ప్రజల నుండి అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రైతులు భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వాటిని పరిశీలించి క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఆధార్ తరహాలోనే భూకమతాల వారీగా భూదార్ సంఖ్య కేటాయిస్తారని, దీనివల్ల భూ వివాదాలకు ఆస్కారం ఉండదని, ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. అంతేకాకుండా భూముల హద్దులతో కూడిన (మ్యాప్) పటం పట్టా పాస్ బుక్కులలో జత పరుస్తారని తెలిపారు. సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం సమగ్ర రూపంలో తెచ్చిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మండలం లోని సీతా రాంపురం, సింగరాజు పల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు జరగాలని, ఆ వెంటనే ఒపీఎంఎస్ లో అట్టి వివరాలను నమోదు చేసి ... రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ అండాలు, సివిల్ సప్లై డి. టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన దుబ్బ సాయి శ్రీ వర్షిత్

### దళిత కుటుంబంలో మెరిసిన విద్యా కుసుమం

**మునుగోడు,అక్షిత ప్రతినిధి:**



మునుగోడు మండల కేంద్రానికి చెందిన పేదింటి విద్యా కుసుమం దుబ్బ సాయి శ్రీ వర్షిత్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాల నార్కట్ పల్లి(మూసి)లో వృత్తి విద్య కోర్సును (మెడికల్ లాబోరేటరీటెక్నీషియన్) పూర్తిచేసి 991/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచారు. ఈ నెల 26వ తారీఖు శనివారం రోజున హైదరాబాదు తెలంగాణ టూరిజం ప్లాజా లో ఏర్పాటు చేసిన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు ఇంటర్మీడియట్ ప్రతిభ పురస్కారాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా విద్యార్థిని,విద్యార్థులకు ప్రతిభ పురస్కారంతో పాటు పదివేల రూపాయల నగదు చెక్కులను అందజేశారు. సుమారు 200 మంది విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించినందుకు ఆయన ప్రతి ఒక్కరికి శుభాభినందనలు తెలిపారు. విద్యార్థి దశ నుండే చదువు మీద ఆసక్తి ఉంటే ఎన్నో ఉన్నతమైన పదవులను ఛేదించవచ్చని అత్యున్నతమైన పదవులు కూడా సాధించవచ్చని విద్యార్థులకు సూచన చేశారు. ప్రస్తుత 2024-25 విద్యా సంవత్సరం 84 శాతం పై చిలుకు బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారని ఈ ప్రతిభకు కారణం ఉపాధ్యాయులేనని వారిని పొగడారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీధర్, టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మిత సబర్వాల్ ఐఏఎస్,బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలా మాయాదేవి ఐఏఎస్,బీసీ గురుకులాల సెక్రటరీ సైదులు,మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభ సూపర్ సక్సెస్.. హర్షం వ్యక్తం చేసిన ఎం. రవియాదవ్, గచ్చిబౌలి మాజీ కార్పొటర్ సాయిబాబా

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి: శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లోని యువ నాయకుడు గ్రేటర్ హైదరాబాద్ బి ఆర్ ఎస్ యూత్ మాజీ ఉపాధ్యక్షులు మారబోయిన రవి యాదవ్, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమ్మిరి శెట్టి దాయిబాబా లు కేసీఆర్ పిలుపు మెరకు వరంగల్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం కావడానికి సహకరించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ నాయకుల కు, కార్యకర్త లకు, యువ నాయకులు, మహిళా కార్యకర్తల కు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, సోషల్ మీడియా వారియర్స్ కు, మీడియా మిత్రులకు చిన్న, పెద్ద అని తేడా లేకుండా బాపు కోసం పార్టీ కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు





తెలుపుతున్నట్లు వారు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాల్లో ఇంతే చురుకుగా పాల్గొంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి హిందీ ప్రపంచబుక్ ఆఫ్ రికార్డుల జాబితాలో చోటు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి హిందీ ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డుల జాబితాలో చోటు దక్కింది. ఈ ప్రపంచ రికార్డును కోదాడ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల చేతుల మీదుగా డాక్టర్ దివ్యమూర్తి అందుకోన్నారు. తదనంతరం సామినేని ప్రమీల డాక్టర్ దివ్యమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. డాక్టర్ దివ్యమూర్తి ప్రతిభను గుర్తించి ఈ సన్మానం చేసినట్లు సామినేని ప్రమీల తెలియజేశారు. ఈ ప్రపంచ రికార్డు రావడం ఈ రికార్డును సామినేని ప్రమీల చేతుల మీదుగా అందుకోవడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్య మూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 57 అవార్డులు వచ్చాయని 102 చోట్ల సన్మానం జరిగింది డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినీల ముత్యాలు మధు డాక్టర్ దివ్యమూర్తి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పక్కాగా పోషణ పక్షం...!

### ఘనంగా పోషణ పక్షం ముగింపు కార్యక్రమం...!!

### కలెక్టర్ దంపతుల చేతుల మీదుగా గర్భిణీ లకు శ్రీమంతం, చిన్నారులకు అన్న ప్రసన్న, గ్రాడ్యుయేషన్ పట్టాలు అందచేత...!!!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





విద్యార్థుల్లో పోషక లోపం లేకుండా చేపట్టిన పోషణ పక్షం కార్యక్రమాన్ని జిల్లా లో విజయవంతం గా పూర్తి చేసారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం... కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో.. జిల్లా మహిళా, పిల్లల, దివ్యాంగుల మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పోషణా పక్షం ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ..పోషణ పక్షం కింద వివిధ కార్యక్రమాలు ఈ నెల 8 నుండి 22 వరకు జిల్లా లో చాలా ఘనంగా జరిగాయాన్నారు. స్వయం పరిశుభ్రత , రక్త హీనత, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామ స్థాయిలో విస్తృతంగా అంగన్వాడీ నిర్వాహకులు అవగాహన కల్పించారన్నారు. ప్రయివేట్ కి దీటుగా.. మన అంగన్వాడీ స్కూల్ లో ప్రి ప్రైమరీ బోధన చాలా మెరుగు పడిందన్నారు. అంగన్వాడీ టీచర్ లు చాలా అప్ డేట్ అయ్యి చిన్న పిల్లలు లకు ఆసక్తి కరంగా బోదిస్తూన్నరన్నారు. అంగన్వాడీ సెంటర్ లో నమోదు కానీ వారు స్వయం గా వెబ్ సైట్ ద్వారా వివరాలను సమర్పించి మీకు దగ్గర గా ఉండే అంగన్వాడీ కేంద్రాల లో నమోదు కావచ్చున్నారు. ప్రభుత్వ విద్య వ్యవస్థ లో ఉన్నంత మానటరింగ్ విధానం..ప్రయివేట్ విద్య సంస్థ లలో లేదన్నారు. పోషకాహారం ఇవ్వడం తో పాటు.. ఉన్నతమైన విద్య ... కేవలం ప్రభుత్వ పాఠశాల లలోనే దొరుకుతుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా..జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో నమోదు చేసుకున్న గర్భిణీ లకు కలెక్టర్ దంపతులు రిజ్వాన్ బాషా షేక్, సయ్యద్ అమ్రీన్ చేతుల మీదుగా సామూహిక శ్రీమంతం, 6 నెల లు నిండిన పిల్లలకు అన్న ప్రాసన్న, అంగన్వాడీ ప్రి ప్రైమరీ స్కూల్ లోని 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ని నిర్వహించారు. అలాగే..9 మంది దివ్యంగులకు అర్షిక ప్రోత్సాహం కింద ఒక్కొక్కరికి 50,000 చొప్పున చెక్కులను అందించారు. ట్రాన్సజెండర్ వెల్ఫేర్ యాక్ట్ కింద జిల్లా లో దరఖాస్తు చేసుకున్న 7 గురి ట్రాన్స్ జెండర్ లకి గుర్తింపు కార్డు, ట్రాన్సజెండర్ సర్టిఫికెట్ ను అందించారు. ఈ కార్యక్రమం లో డి డబ్ల్యూ ఓ ఫ్లోరెన్స్, డి ఎమ్ ఎచ్ ఓ మల్లిఖార్జున్, జిల్లా చేనేత, జౌలి శాఖ అధికారిని చౌడే శ్వరి, సి డి పి ఓ లు, సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్ లు పాల్గొన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...!


### జిల్లా అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్...!!

**జనగామ, అక్షత ప్రతినిధి:**

సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవో వెంకన్న లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు సమస్యల గురించి వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చిన వారి నుండి వివరాలను తెలుసుకొని... తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనాటి గ్రీవెన్స్ లో



వచ్చిన దరఖాస్తు లలో కొన్నింటి వివరాలు... స్టేషన్ ఘనపూర్ మండలం కి చెందిన బి. లత అనే మహిళ వితంతు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంది. పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామం కి చెందిన ఆలేటి ఎల్లమ్మ అనే మహిళ తన వ్యవసాయ భూమి కి సంబందించిన సమస్య ను పరిష్కరించాలని కోరింది. రఘునాథ్ పల్లి కి చెందిన అంబికా.. తాను ఒంటరి మహిళా అని..రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని దరఖాస్తు చేసుకున్నది. జనగామ పట్టణం



లోని కుర్మా వాడ కి చెందిన పర్శ సాయి అనే దివ్యంగుడు తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని అలాగే, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని వినతి సమర్పించాడు. బచ్చన్నపేట మండలం దబ్బా గుంట పల్లి కి చెందిన కె. నరేందర్ రెడ్డి అనే వ్యక్తి తన భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్య లు తీసుకోవాలని కోరాడు. జనగామ మండలం చౌడరాం కి చెందిన ముక్క కుమారస్వామి అనే వ్యక్తి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరాడు. ఇలా... ఈనాటి గ్రీవెన్స్ కి వివిధ సమస్యలపై నేడు (58) దరఖాస్తులు వచ్చాయి... ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు అధికారులను ఆదేశించారు. అదే విధంగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ మన్సుర్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రచార పోస్టర్లను సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి శ్రీజ పి శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసే సంస్థలుగా పనిచేస్తున్నాయని అన్నారు. పోస్టర్లు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల్లో ముఖ్య ప్రాంతాల్లో ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక అగస్త్య జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి డా. బి. పురంధర్ ప్రాంతీయ సమన్వయ అధికారి వెంకటరామయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతులందరికీ వరం

### తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

హుజూర్ నగర్ భూ భారత్ చట్టం తో ప్రతి రైతుకు వరం అని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్ అన్నారు సోమవారం పట్టణ లోని స్వర్ణ వేదిక పంక్షన్ హాల్ లో జరిగిన భూ భారతి చట్టం పై అవగాహన కల్పిస్తూ ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం తో ఏండ్లుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలన్నింటినీ త్వరితి గతిన పరిష్కారం చేయడం తో పాటు ఎప్పటి కప్పుడు రికార్డులను సరి చేసుకొని వేసులు బాటు ఉన్నట్లు తెలిపారు అక్రమంగా ఒకరి పై న అన్న భూమిని మరొకరు చేసుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు ఈ కార్యక్రమం లో కళాకారులు పాలకుర్తి శ్రీకాంత్,గంట భిక్షపతి,గడ్డం ఉదయ్,పల్లెల రాము,ఈర్ల సైదులు,మాగి శంకర్,పాక ఉపేందర్,మేడిపల్లి వేణు,వేముల శ్రవణ్,కుందమల్ల నాగలక్ష్మి,పోత రాజు శిరీష,నెమ్మది స్రవంతి,గజ్జి మంజుల,ఒంటెపాక ప్రియాంక,మేడి ప్రియదర్శిని,ఇంద్రజ సిరి,ఫంగి రాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుంది

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

ప్రతి విద్యార్థికి ప్రైవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలోని మెరుగైన విద్య లభిస్తుందని ఉపాధ్యాయులు అన్నారు. చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని జడ్.పి.హెచ్, ఎంపీపీ ఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు సోమవారం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో వాడవాడల తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో అందించే మెరుగైన విద్యతోపాటు ఉచితంగా విద్యార్థులకు దుస్తులు మధ్యాహ్న భోజనం పుస్తకాలు అందిస్తున్నట్లు పిల్లల తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మేడి చెలిమి అయోధ్య, ఉపాధ్యాయులు ఉప్పల ప్రభాకర్, నాగిల్ల శ్యామ్ సుందర్ రెడ్డి, బూరుగు సత్యనారాయణ, రాధబాయ్, కృష్ణమూర్తి, దాసరి సమ్మయ్య, ప్రేమ్ కుమార్, రాజయ్య, నరేష్,సరోజినీదేవి, భవాని, ఏఏపీసీ చైర్మన్ తోళ్ల రాజేశ్వరి, సీఆర్పీలు జె కనకరాజు, జె రజిని తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు సహకరించాలి

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### -భూ సేకరణలో నష్టపోతున్న బాధితులకు ప్రభుత్వంచే మెరుగైన నష్టపరిహారం
### -నేషనల్ హైవే భూసేకరణ బాధితులతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

జాతీయ రహదారుల అభివృద్ధి పనులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ఖమ్మం ఆర్డీవో కార్యాలయం లోని ఆర్డీవో ఛాంబర్ లో నేషనల్ హైవే ప్రాజెక్ట్ భూ సేకరణ బాధితులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. చింతకాని మండలంలోని కోదుమూరు వందనం గ్రామాల్లో భూసేకరణ చేసే భూ యజమానులు రైతులతో కలెక్టర్ నష్టపరిహారం పై చర్చించారు. రైతులు తమ యొక్క సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు. ఇప్పటికే జాతీయ రహదారి సూర్యాపేట దేవరపల్లి రోడ్డు వలన పొలాలు నష్టపోయి ఉన్నామని అదే విధంగా గ్రామాల నుండి అమరావతి నాగపూర్ రోడ్డు రావడం ఈ రెండు రోడ్లు వలన గ్రామంలో చిన్న సన్న కారు రైతులు భూములు పూర్తిగా కోల్పోతున్నామని ఆవేదన తెలిపారు. కోదుమూరు వందనం గ్రామాల రైతులు అత్యధిక నష్టపోయి ఉన్నామన్నారు. భూమిలో ఉన్న పైపులు కట్టడాలు ఇప్పుడు ఉన్న పంటలు సుబాబులు జామాయిలు చెట్లలను సర్వే చేసి మాకు అవార్డు కాపీ పాస్ చేసిన తర్వాత మేము కూడా సహకరిస్తామని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భూ సేకరణ కు అవార్డ్ పాస్ చేసినట్లు ప్రభుత్వ పరిధిలో ఉన్న మెరుగైన పరిహారం అందజేయుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో గ్రామాలకు ప్రత్యేకమైన సర్వీస్ రోడ్ ముంజూరుకు చర్యలు తీసుకున్నారని అన్నారు. హైవే తో మిగులు భూములకు సర్వీస్ రోడ్ వలన మంచి డిమాండ్ పెరుగుతుందని స్థానిక ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నరసింహారావు చింతకాని మండల తహసీల్దార్ అనంతరాజు నేషనల్ హైవే అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పైడిపల్లి పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

చిన్ననాటి స్నేహితుల ఆత్మీయ సమ్మేళనం వరంగల్ దేశాయిపేట రోడ్డులోని ఒక కన్వెన్షన్ హాల్లో పైడిపల్లి జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో 1999 – 2000 బ్యాచ్ కు సంబంధించి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ద్వారా కలిశారు గత 25 సంవత్సరాల క్రితం అంతకుముందు పది సంవత్సరాలు వారు పాఠశాలతో ఉన్న అనుబంధం చిన్ననాటి జ్ఞాపకాలు చదువులో వారు నేర్చుకున్న మెలకువలు చిన్ననాటి గుర్తులు ఆటపాటలు పంచుకుంటూ ఆదివారం చిన్ననాటి స్నేహితులందరూ కలుసుకోవడం ఎంతో శోభన సంతరించుకుంది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఏ స్థాయిలో ఉన్న చిన్ననాటి స్నేహితులందరం ఆర్థికంగా ఆదుకో లేకపోయినా నైతికంగా ఒకరికొకరు స్నేహంగా మద్దతు తెలుపుకోవాలని ఎంత ఎత్తుకు ఎదిగిన చిన్ననాటి స్నేహం మరువలేనిదని ఈ సందర్భంగా గత స్మృతులు గుర్తు చేసుకున్నారు అప్పుడు పాఠాలు చెప్పిన గురువులను ఆత్మీయంగా సన్మానించుకున్నారు ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్న వారందరూ కలుసుకొని గత అనుభవాలు గుర్తు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి.

### అదనపు కలెక్టర్ పి.రాంబాబు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిం చాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మంది రంలో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్య క్రమంలో 80 దరఖాస్తు లను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అత్యధికంగా భూ సమస్యల పై,హౌజింగ్ పై దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. తాసీల్దార్లు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని పేర్కొ న్నారు. వివిధ శాఖలకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కువగా ఉన్నవని, వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యల పై 32, హౌజింగ్ 10, మున్సిపాలిటీ 6, డి ఆర్ డి ఏ 4, డి డబ్ల్యు ఓ 3 ఇతరశాఖల కుసం బందించినవి 25 మొత్తం 80 దరఖాస్తులు వచ్చినవనివీటినిత్వరతగతినపరిష్కరించాలనిఅధికారులనుఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీసీ ఈఓశిరీష,కలెక్టరేట్ ఎలక్షన్ సూపరిండెంట్ శ్రీనివాసరాజు, డీఎస్ఓ రాజేశ్వరరావు, డి ఏం హెచ్ ఓ కోటాచలం, డీ బ్ల్యూఓ నరసింహారావు, ఎస్ సి కార్పొరేషన్ సంక్షేమ అధికారి లత, ఎల్డియం బాపూజీ, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, సీపీఓ కిషన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

